


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 72, పేజీలు - 08

శుక్రవారం, ఆగష్టు 15, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

**- ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది సహా 38 మంది దుర్మరణం**




**శ్రీనగర్ (ప్రశ్న న్యూస్)** జమ్మూ కాశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలోనే గురువారం రోజున కిష్త్వార్ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకుంది. ఛాషోటీ ప్రాంతంలో సంభవించిన ఈ క్లౌడ్ బరస్ట్ కారణంగా 33 మంది యాత్రికులు ప్రాణాలు విడిచినట్లు తెలుస్తోంది. అయితే మృతుల సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుందని అధికార వర్గాల

2లో..

## పార్టీ చీఫ్‌లకు సవాల్‌గా మారిన జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

**- ఉపఎన్నిక కోసం 'జీవన్మరణ' పోరు**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు త్వరలోనే నోటిఫికేషన్ రానున్నట్లు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఆయా పార్టీలు అభ్యర్థుల వేట మొదలుపెట్టాయి. ఆశావాహులు సైతం పార్టీ పెద్దలను కలిసి, తమకు బీ-ఫారం ఇస్తే గెలుచుకుని వస్తామని చెబుతున్నారు. అయితే, ఈ ఉపఎన్నిక విషయంలో తెలంగాణలోని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఒక్క గెలుపు తమ పార్టీ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నాయి. పార్టీలతో పాటు పార్టీ కీలక నేతలు ఈ గెలుపును తమ సత్తా చాటేందుకు ముఖ్యమైనదిగా అంచనా వేస్తున్నారు. అయితే, ఈ మూడు పార్టీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఒక జీవన్మరణ సమస్యగా ఉండనుందని రాజకీయ విశ్లేషకులు కూడా చెబుతున్నారు. ఈ మూడు పార్టీలకు ఈ ఉపఎన్నికలో గెలుపు ద్వారా సాధించే రాజకీయ లక్ష్యాలు ఏంటో చూద్దాం.

### కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డికి గెలుపు కీలకం

తెలంగాణ వచ్చాక జూబ్లీహిల్స్ బీఆర్ఎస్‌కు కంచుకోటగా మారింది. ఇప్పుడు ఈ ఉపఎన్నిక ద్వారా కాంగ్రెస్ ఇక్కడ పాగా వేయడానికి మంచి అవకాశం. అయితే, ఈ ఉపఎన్నిక గెలుపు చాలా ముఖ్యమైందని హస్తం పార్టీ పెద్దలు భావిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలు అమలు చేశామని ప్రతీ వేదికపైనా ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అంతేకాకుండా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై నిర్ణయం తీసుకున్న ఛాంపియన్ పార్టీగా చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో, ప్రజలు తమ వైపే ఉన్నారన్న సంకేతం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కాంగ్రెస్ పార్టీకి చాలా అవసరం.కేవలం పార్టీ విషయంలోనే కాకుండా, సీఎంగా రేవంత్ రెడ్డి పాలనకు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం ప్రజలు వేసే మార్కులుగా చెప్పుకోవచ్చు. అంతేకాకుండా, ఈ నియోజకవర్గ గెలుపు ద్వారా రేవంత్ రెడ్డికి పార్టీలోనూ పట్టు పెరగనుంది. ఇప్పటికే కాంగ్రెస్‌లో కొందరు సీనియర్ నేతలు రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా గళం విప్పుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ గెలుపు ద్వారా వారి నోరు మూయించే అవకాశం రేవంత్ రెడ్డికి దక్కనుంది. ఒకవేళ ఓడిపోతే మాత్రం, వ్యతిరేక శక్తులు బలంగా రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదిపే అవకాశం లేకపోలేదు. అంతేకాకుండా, హైకమాండ్ వద్ద రేవంత్

2లో..

## బీహార్‌లో తొలగించిన ఓట్ల వివరాల జాబితాను ప్రకటించండి

**- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** బీహార్‌లో ఎన్నికల సంఘం (ఈసీఐ) నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో దాదాపు 65 లక్షల ఓటర్ల పేర్లు డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ నుండి తొలగించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది. బీహార్ డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ నుండి తొలగించిన సుమారు 65 లక్షల

2లో..

## ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

**- జాతినుద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారత రక్షణ చరిత్రలో 'ఆపరేషన్ సిందూర్' ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

2లో..

## పులివెందుల పసుపుమయం

### వైఎస్ గడ్డపై ఎగిరిన టీడీపీ జెండా

- పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ విజయం
- పులివెందులలో డిపాజిట్లు కోల్పోయిన వైసీపీ అభ్యర్థి
- జగన్ కంచుకోటలో పాగా వేసిన అధికార టీడీపీ



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పులివెందులలో టీడీపీ జెండా ఎగిరింది. పులివెందుల, ఒంటిమిట్టల్లో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో అధికార తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. పులివెందులలో బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డిపై 6033 ఓట్ల భారీ తేడాతో విజయం సాధించారు. పులివెందులలో లతా రెడ్డికి 6716 ఓట్లు పడగా వైసీపీ అభ్యర్థి డిపాజిట్లు కోల్పోయారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో జరిగిన ఈ ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవడంతో తెలుగుదేశం శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

2లో..

## ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల

**- భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు రూ.కోటి రూపాయలు విడుదల చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ప్రస్తుతం కుండపోత వానలు కురుస్తోన్న సంగతి తెలిసిందే. భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్రంలోని చెరువులు, నదులు, కాలువలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్డు మార్గాలు దెబ్బతిన్నాయి. మరో మూడు రోజుల పాటు

2లో..

## మీదొక పార్టీ.. మీరొక నాయకుడు

**- జగన్ హాట్‌లైన్ వ్యాఖ్యలపై షర్మిల ఫైర్**



అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ అధినేత జగన్ పై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, చంద్రబాబుకు మధ్య హాట్‌లైన్ ఉందంటూ జగన్ చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అసలైన హాట్‌లైన్ జగన్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు మధ్యే ఉందని ఆమె ఎదురుదాడి చేశారు. మోదీకి దత్తపుత్రుడిగా మారి, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని, కనీసం అసెంబ్లీకి వెళ్లి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె విమర్శించారు.

2లో..



# జమ్మూ కాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

ద్వారా తెలుస్తోంది. ఈ మేఘ విస్ఫోటనం ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న కిష్త్వార్ జిల్లా అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు అంతా కలిసి క్లౌడ్ బరస్ట్ అయిన ప్రాంతంలో నిర్వహిస్తున్న సహాయక చర్యలో పాల్గొన్నారు. మచైల్ మాతా యాత్ర ప్రారంభమయ్యే ఛషోటి ప్రాంతంలో ఈ క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకుంది. మాతా చండీ ఆలయానికి వెళ్లే చివరి గ్రామం అదే కావడం గమనార్హం. మాతా చండీ ఆలయానికి వెళ్లేందుకు యాత్రికులు నదిని దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించింది. ఈ అనూహ్య ఘటనతో అధికారులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. ఈ ఘటనపై స్పందించిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సహాయక చర్యలను కిష్త్వార్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. అవసరమైతే హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు అందిస్తామని పంకజ్ శర్మకు హామీ ఇచ్చారు. ఇక ఈ క్లౌడ్ బరస్ట్ ఘటనపై జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. 12 మంది మరణించడం పట్ల మనోజ్ సిన్హా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలు ప్రగాఢ సానుభూతి తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## పార్టీ చీఫ్‌లకు సవాల్‌గా మారిన

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

పలుకుబడి మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ఉపఎన్నిక రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సాధించే ఫలితాలకు నిదర్శనం అయ్యే అవకాశం ఉంది. ఈ కారణాలతోనే సీఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపుపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే వరద బాధిత ప్రాంతాలను సందర్శించారు.

### సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కు అత్యవసరం

జూబ్లీహిల్స్ సిట్టింగ్ సీటును నిలబెట్టుకోవడం గులాబీ పార్టీకి అత్యంత కీలకమైనదిగా చెప్పవచ్చు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు వ్యతిరేక ఫలితాలను ఓటర్లు కట్టబెట్టినా, నగర ఓటర్ మాత్రం ఆ పార్టీపై నమ్మకం పెట్టుకుని ఎక్కువ స్థానాలను గులాబీ పార్టీకి కట్టబెట్టారు. ఈ ఉపఎన్నికల్లో అదే సత్తా చాటలేకపోతే బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు నమ్మకం పోయిందనే సంకేతాన్ని ఇస్తుంది. అందుకోసమే, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఈ ఉపఎన్నికలో గెలవడానికి తనదైన శైలిలో వ్యూహాలు రచిస్తున్నట్లు తెలంగాణ భవన్ వర్గాలు చెబుతున్నాయి. ఒకవైపు కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక వెలువడింది, పార్టీలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు చాలా అవసరం. ఈ గెలుపు ద్వారా ప్రజల్లో తమ పట్ల నమ్మకం పోలేదని, కాళేశ్వరం నివేదికను ప్రజలు పట్టించుకోలేదని చెప్పుకునే అవకాశం గులాబీ పార్టీకి దక్కుతుంది. ఒకవేళ సీటు కోల్పోతే, బీఆర్ఎస్ పార్టీకి రానున్న జీహెచ్ఎంసీ సహా స్థానిక సంస్థ ఎన్నికల్లో కష్టాలు తప్పవు. పార్టీలోనూ కేసీఆర్ నాయకత్వంపై నేతల్లో నమ్మకాలు సడలిపోయే అవకాశం లేకపోలేదు.

### బీజేపీ నూతన అధ్యక్షుడికి ఈ ఉపఎన్నిక ఒక సవాల్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికను బీజేపీ పార్టీ కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు ఎన్నికైన తరుణంలో ఆయనకు ఇది ఒక సవాల్ లాంటిది. ఇప్పటికే జీహెచ్ఎంసీ పరిధిలోని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ పార్టీకి రాజీనామా చేయడం వంటి ఘటన నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీజేపీకి కీలకంగా మారింది. కొత్త నాయకుడిగా రాంచందర్ రావు నాయకత్వ పటిమకు ఈ గెలుపు అవసరం. ఈ ఎన్నికల్లో గెలుపు ద్వారా రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మేయర్ పీఠంపై కమలం జెండా ఎగురవేసే నైతిక బలం ఆ పార్టీకి చేకూరే అవకాశం ఉంది. అంతేకాకుండా, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ శక్తిగా తెలంగాణలో బీజేపీ నిలిచిందన్న సంకేతాలను ఈ ఉపఎన్నికను గెలుచుకోవడం ద్వారా ప్రజల్లోకి పంపే అవకాశం ఉంది. ఈ కోణంలో కమలం నేతలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైన ఇప్పటికే దృష్టి సారించారు. హైదరాబాద్ పరిధిలో ముఖ్యనేతల పర్యటనలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇలా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు ఒక జీవన్మరణ సమస్యగా మారింది. ఈ పోరులో ఎవరు విజయం సాధిస్తారో, ఎవరి వ్యూహాలు పని చేస్తాయి, జూబ్లీహిల్స్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతారు అన్న విషయాలు తేలాలంటే ఇంకా కొంత ఆగాల్సిందే.

## బీహార్‌లో తొలగించిన

# ఓట్ల వివరాల జాబితాను ప్రకటించండి

ఓటర్ల జాబితాను జిల్లా ఎన్నికల అధికారుల వెబ్‌సైట్‌లలో జిల్లాల వారీగా ప్రచురించాలని ఆదేశించింది. ఈ జాబితా బూత్ వారీగా ఉండాలి, ఓటర్లు తమ ఎలక్టోరల్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ (ఈపిక్) నంబర్ ఆధారంగా పరిశోధించేలా ఉండాలని సూచించింది. అదే విధంగా తొలగింపు కారణాలను అంటే మరణం, వలస, డబుల్ రిజిస్ట్రేషన్ వంటివి జాబితాలో స్పష్టంగా పేర్కొనాలని.. ఈ జాబితా బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వెబ్‌సైట్‌లో కూడా ప్రచురించబడాలని ఆదేశాలు జారీ చేసింది. తొలగించిన ఓటర్లు తమ పేర్లను తిరిగి చేర్చడానికి దాఖలు చేసే క్లెయిమ్‌లలో ఆధార్ కార్డ్‌ను కూడా సమర్పించవచ్చని ప్రజలకు తెలియజేయాలని సుప్రీంకోర్టు చెప్పింది. ఈసీఐ గతంలో పేర్కొన్న 11 డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్ కార్డ్ చేర్చనప్పటికీ, సుప్రీంకోర్టు దీనిని స్పష్టంగా చేర్చమని ఆదేశించింది.

ఆధార్ , ఈపిక్ కార్డులు సాధారణంగా ఓటర్లకు సులభంగా అందుబాటులో ఉంటాయని అందుకే వాటిని అనుమతించాలని ఆదేశించింది. తొలగించిన ఓటర్ల జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని బీహార్‌లో విస్తృతంగా ప్రచారం చేయాలి. ఇందుకోసం స్థానిక వార్తాపత్రికలు, టీవీ, రేడియో, జిల్లా ఎన్నికల అధికారుల సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ఈ జాబితా బూత్ లెవెల్ ఆఫీసర్ల నోటీసు బోర్డులలో కూడా ప్రదర్శించాలని.. తద్వారా ఓటర్లు మాన్యువల్‌గా సమాచారాన్ని తెలుసుకోగలరని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. తమ ఆదేశాలను రాబోయే మంగళవారం అంటే ఆగస్టు 19, 2025 నాటికి అమలు చేయాలని సుప్రీంకోర్టు ఈసీఐని నిర్దేశించింది. తదుపరి విచారణ ఆగస్టు 22కు వాయిదా వేసింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీఐ జూన్ 24, 2025న సార్ ప్రక్రియను ప్రకటించింది. ఈ ప్రక్రియ ద్వారా అనర్హులైన ఓటర్లు అంటే మరణించినవారు, వలస వెళ్లినవారు, డబుల్ రిజిస్ట్రేషన్ ఉన్నవారు, చట్టవిరుద్ధ వలసదారుల పేర్లను తొలగించి, ఓటర్ల జాబితాను కొత్తగా సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రక్రియలో 7.24 కోట్ల ఓటర్లతో డ్రాఫ్ట్ రోల్ ప్రచురించారు. అంతకు ముందు జాబితాలో ఉన్న 65 లక్షల పేర్లు తొలగించారు. వీరిలో 22.34 లక్షల మంది చనిపోయారని, 36.28 లక్షల మంది శాశ్వతంగా వలసపోయారని, మరో ఏడు లక్షల మంది రెండు ఓట్లు కలిగి ఉన్నారని ఈసీ చెబుతోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రకటించే జాబితాలతో నిజంగా అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిస్తే ఆ విషయం బయటపడే అవకాశం ఉంది. వారు మళ్లీ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

## ప్రతి జిల్లాకు

# రూ.కోటి విడుదల

రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వానలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో సహాయక చర్యల నిమిత్తం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేసింది.
తెలంగాణ వ్యాప్తంగా కురుస్తోన్న కుండపోత వానల నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఎస్ కె.రామకృష్ణరావుతో పాటు జిల్లా కలెక్టర్లు కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఆయా జిల్లాలోని పరిస్థితిపై కలెక్టర్లను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.

అలానే ముంపు, లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ,సహాయక చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించిన నేపథ్యంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేశామని తెలిపారు. నగరంలో అన్ని జీహెచ్ఎంసీ, ట్రాఫిక్, మున్సిపల్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలానే అధికారుల సెలవులు రద్దు చేసి ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

గురువారం జాతినుద్దేశించి ఆమె ప్రసంగిస్తూ, ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న కఠిన వైఖరిని స్పష్టం చేశారు. కశ్మీర్‌లోని పహల్గామ్ లో అమాయక యాత్రికులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ సంవత్సరం దేశం ఉగ్రవాద భూతాన్ని ఎదుర్కోవలసి వచ్చిందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. "పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపందల చర్య, అత్యంత అమానుషం" అని ఆమె అన్నారు. అయితే, ఈ దాడికి భారత్ అత్యంత వేగంగా, నిర్ణయాత్మకంగా బదులిచ్చిందని తెలిపారు. "మన సాయుధ బలగాలు స్పష్టమైన వ్యూహంతో, సాంకేతిక సామర్థ్యంతో సరిహద్దు ఆవల ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాయి. ఉగ్రవాదంపై మానవాళి చేస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుంది" అని రాష్ట్రపతి వివరించారు. భారత్ తన పౌరుల రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ వెనుకాడబోదని ఆమె తేల్చిచెప్పారు. "మేము ఎప్పుడూ దురాక్రమణకు పాల్పడము, కానీ మా పౌరులను కాపాడుకోవడానికి, ప్రతీకారం తీర్చుకోవడానికి ఏమాత్రం సంకోచించము అనే విషయాన్ని ప్రపంచం గుర్తించింది" అని ముర్ము పేర్కొన్నారు. ఈ విషయాన్ని వివిధ దేశాలకు వివరించడంలో పార్లమెంటరీ ప్రతినిధి బృందాలు కీలక పాత్ర పోషించాయని, ఇది దేశ ఐక్యతకు నిదర్శనమని ప్రశంసించారు. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' సాధించిన పురోగతికి ఆపరేషన్ సిందూర్ ఒక పరీక్షలా నిలిచిందని రాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. "మన దేశీయ తయారీ రంగం కీలక స్థాయికి చేరుకుంది. భద్రతా అవసరాల్లో చాలా వరకు మనం స్వయం సమృద్ధి సాధించాం" అని ఆమె తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, డిజిటల్ చెల్లింపులు, పట్టణ మౌలిక వసతులు, వ్యవసాయ సంస్కరణల్లో దేశం సాధించిన ప్రగతిని అభినందించారు. అమృత్ వంటి పథకాలు, 4జీ కనెక్టివిటీ విస్తరణ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజల జీవితాలను మెరుగుపరిచాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, భూమి, నదులు, పర్వతాలు, జీవరాశులతో మన సంబంధాన్ని పునర్నిర్వచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రసంగం చివరలో సైనికులు, పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవ్యవస్థ సభ్యులు, దౌత్యవేత్తలు, ప్రవాస భారతీయులకు ఆమె స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పులివెందుల

# పసుపుమయం

చేసుకుంటున్నాయి. పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచిందని టీడీపీ చెబుతుండగా రిగ్గింగ్ చేసి గెలిచారని వైఎస్సార్సీపీ ఆరోపిస్తోంది. పులివెందులతో పోలిస్తే ఒంటిమిట్టలో వైఎస్సార్సీపీ కాస్త గట్టిపోటీనే ఇచ్చిందని చెప్పొచ్చు. ఇక్కడ టీడీపీ అభ్యర్థి ముద్దు కృష్ణారెడ్డికి 6270 ఓట్లు రాగా వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేసిన ఇరగం సుబ్బారెడ్డి 3165 ఓట్లు సాధించారు. దీంతో 3105 ఓట్ల తేడాతో టీడీపీ అభ్యర్థి గెలుపొందారు. జగన్ సొంత జిల్లాలో టీడీపీ ఘన విజయం సాధించడంతో ఇక వైఎస్సార్సీపీ పని అయిపోయిందని, పార్టీని కాంగ్రెస్ విలీనం చేస్తారేమోనని తెలుగుదేశం శ్రేణులు ఎద్దేవా చేస్తున్నాయి. జగన్ కంచుకోటకు బీటలు అంటూ ప్రచారం మొదలైంది. మరి నిజంగానే ఈ విజయం టీడీపీకి, కూటమికి గొప్ప బూస్ట్‌ను ఇస్తుందా.? వైసీపీ పని ఇక అయిపోయినట్టేనా? అనేది చూద్దాం. సాధారణంగా ఇలాంటి ఎన్నికల్లో ప్రజలు అధికారంలో ఉన్న పార్టీ వైపే మొగ్గు చూపుతారు. టీడీపీ దాదాపు మరో నాలుగేళ్లపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండనుంది. దీంతో ఆ పార్టీని గెలిపిస్తే తమ ప్రాంతానికి మేలు జరుగుతుందని జనం భావిస్తారు. అందుకే అధికారంలో ఉన్న పార్టీవైపే మొగ్గు చూపుతారు. 2017లో జరిగిన నంద్యాల అసెంబ్లీ ఉపఎన్నికలను పరిశీలిస్తే జనం అధికార పార్టీ వైపు మొగ్గు చూపుతారని స్పష్టమవుతోంది.

### వైసీపీకి డేంజర్ బెల్స్..

రాజశేఖర రెడ్డి హయాం నుంచి వైఎస్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న పులివెందులలో టీడీపీ గెలవడం మాత్రమే కాదు వైసీపీకి డిపాజిట్లు కూడా రాకపోవడం నిజంగా ఆశ్చర్య పరిచే విషయమే. అధికార పార్టీ ఈ ఎన్నికను ఎంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. పులివెందులలో జెండా పాతడం కోసమే కాదు జగన్ పార్టీ మూలాలు పెకిలించాలనే బలమైన కసితో టీడీపీ శ్రేణులు పని చేశాయని వచ్చిన ఫలితాలను బట్టి భావించాల్సి ఉంటుంది. నిజంగానే పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఈ స్థాయిలో టీడీపీకి ఓటేసి ఉంటే గనుక రాష్ట్ర రాజకీయాల్లో ఇది కీలక మలుపు అని చెప్పొచ్చు. అలాంటప్పుడు తన పార్టీ పనితీరును, తన మాట తీరును, ఎన్నికల వ్యూహాలను జగన్ ఓసారి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే జగన్ అక్రమాస్తుల కేసుల్లో బెయిల్ మీద ఉండగా కొత్త కేసులు కూడా ఆయన కోసం ఎదురు చూస్తున్నాయి. వివేకా హత్య కేసు కూడా వైసీపీని వెంటాడుతోంది. రానున్న రోజుల్లో జగన్‌ను అధికార పార్టీ మరింతగా ఉక్కిరిబిక్కిరి చేసే అవకాశాలు ఉన్నాయి. పులివెందుల జెడ్పీటీసీ విజయం పట్ల తెలుగుదేశం పార్టీ స్పందిస్తూ '30 ఏళ్ల తరువాత, పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసి, ప్రజాస్వామ్యాన్ని గెలిపించారు' అని పేర్కొంది. పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయాన్ని కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన బహుమతిగా ఆ పార్టీ చెబుతోంది. కానీ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ రిగ్గింగ్‌కు పాల్పడిందని, జనాలను ఓట్లు వేయనీయకుండా మధ్యలోనే బెదిరించి వెళ్లగొట్టి అధికార పార్టీ వాళ్లే దొంగ ఓట్లు వేశారని వైసీపీ ఆరోపిస్తోంది. పులివెందులలో తమ వాళ్లెవరూ ఓటేయలేదని తమ పార్టీకి పడిన ఆ 683 ఓట్లనూ టీడీపీ వాళ్లే వేశారని మాజీ మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. 2021లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో 25 వార్డులకు గానూ తమ పార్టీ 19 వార్డులు గెలుపొందగా టీడీపీ 6 వార్డులు గెలిచిందని నాని గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో తాము ఇలాగే చేసి ఉంటే అసలు టీడీపీ ఒక వార్డు కూడా గెలిచి ఉండేది కాదన్నారు.

### జగన్ స్పందన..

'2019 ఎన్నికలకు ఏడాదిన్నర ముందు 2017 నంద్యాల ఉపఎన్నికలోనూ టీడీపీ ఇలాగే మైక్రో మేనేజ్‌మెంట్ చేసి, 27 వేల ఓట్ల తేడాతో గెలిచింది. నన్ను, వైఎస్సార్సీపీని తిట్టించారు. తెలుగుదేశం పార్టీ బ్రహ్మాండంగా ఉందని చెప్పారు. కానీ ఏడాదిన్నర తర్వాత అదే నంద్యాలలో వైఎస్సార్సీపీ 35 వేల ఓట్ల తేడాతో గెలిచింది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ భూస్థాపితమైంది' అని పులివెందుల ఎన్నికల ఫలితాల వెల్లడికి ఒక రోజు ముందు జగన్ మాట్లాడారు. తద్వారా పులివెందులలో ఓడినా తట్టుకొని నిలబడటమే కాదు తిరిగి టీడీపీని బలంగా దెబ్బకొడతామనే ధీమాను జగన్ వ్యక్తం చేశారు.

### పులివెందుల గెలుపుతో టీడీపీకి లాభాలివే..

పులివెందులలో భారీ తేడాతో గెలవడం, వైసీపీకి డిపాజిట్లు రాకుండా చూడటం ద్వారా తమ పాలనకు ప్రజలు మంచి మార్కులు వేస్తున్నారని చెప్పుకునే అవకాశం అధికార పక్షానికి లభిస్తుంది. అంతే కాదు గత అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకే పరిమితమైన జగన్ పార్టీ ఇప్పుడు తన కంచుకోటను కూడా కోల్పోయిందంటే ప్రజలు ఆ పార్టీ పట్ల, జగన్ నాయకత్వం పట్ల నమ్మకాన్ని కోల్పోయారని కూటమి సర్కారు ప్రచారం చేసుకోవచ్చు. వైసీపీ శ్రేణుల మానసిక స్థైర్యాన్ని సైతం దెబ్బతీయడానికి ఈ విజయం కొంత వరకు టీడీపీకి ఉపకరిస్తుంది.

### వై నాట్ పులివెందుల.!

2024 ఎన్నికలకు ముందు వై నాట్ 175, వై నాట్ కుప్పం అని వైఎస్ జగన్ నినదించారు. దీనికి బదులుగా చంద్రబాబు నాయుడు వై నాట్ పులివెందుల అంటూ టీడీపీ శ్రేణులను ఉత్సాహపరిచారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు కంచు కోటను బద్దలుకొట్టడానికి శాయశక్తులా ప్రయత్నించి కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో గెలవగలిగారు. ఇప్పుడు చంద్రబాబు కూడా పులివెందుల జడ్పీటీసీ ఉపఎన్నికలో విజయం సాధించడం ద్వారా జగన్ కోటలోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ విజయం ద్వారా 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పులివెందులలో జగన్‌ను ఓడించే దిశగా వ్యూహరచన చేసే అవకాశం చంద్రబాబు అండ్ టీమ్‌కు లభించిందని చెప్పొచ్చు.

# యూరియా కోసం రైతుల ఆందోళన




మహబూబాబాద్, : మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు బారులు తీరారు. ఉదయం బస్తాలు వస్తాయని సమాచారం అందడంతో, రైతులు ఆగమేఘాల మీద వచ్చి క్యూలో నిలబడ్డారు.

అయితే, వారికి బస్తాలు దొరక్కపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. మూడు రోజుల నుంచి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా యూరియా బస్తాలు దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ ఆందోళన చెందుతున్నారు.

# మీదొక పార్టీ..మీరొక నాయకుడు

గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడిన షర్మిల, జగన్ తీరుపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. "పచ్చకామెర్లు ఉన్నవారికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది. తెరవెనుక రాజకీయాలు, పొత్తులు పెట్టుకోవడం జగన్‌కు అలవాటు కాబట్టే అందరూ అలాగే చేస్తారని అనుకుంటున్నారు. రాహుల్ గాంధీకి చంద్రబాబుతో ఎలాంటి హాట్‌లైన్ లేదు. ఈ హామీ మేము ఇవ్వగలం. మరి, మీకు మోదీ, అమిత్ షాలతో హాట్‌లైన్ లేదని బైబిల్‌పై ప్రమాణం చేసి చెప్పగలరా?" అని జగన్‌ను ఆమె నిలదీశారు. గత ఐదేళ్ల పాలనలో జగన్ పూర్తిగా బీజేపీకి దాసోహమయ్యారని షర్మిల ఆరోపించారు. "మోదీ మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని అధికారంలోకి వచ్చిన మీరు, ఆ తర్వాత అదే మోదీకి ఎన్నోసార్లు సాగిలపడ్డారు. బీజేపీ పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు బేషరతుగా మద్దతు ఇచ్చారు. గంగవరం పోర్టు వంటి ఎన్నో విలువైన ప్రాజెక్టులను మోదీ మనుషులకు కట్టబెట్టారు. చివరికి బీజేపీ నేతలకు ఎంపీ పదవులు కూడా ఇచ్చారు. దీన్ని అక్రమ పొత్తు అనాలా? లేక రాజకీయ వ్యభిచారం అనాలా?" అని ఆమె ప్రశ్నించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బీజేపీని ఒక మతతత్వ పార్టీగా అభివర్ణిస్తూ అన్ని వేదికలపైనా తీవ్రంగా వ్యతిరేకించారని షర్మిల గుర్తుచేశారు. కానీ, ఆయన కొడుకునని చెప్పుకునే జగన్, అదే బీజేపీకి దత్తపుత్రుడిగా మారడం సిగ్గుచేటని విమర్శించారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణికం ఠాగూర్‌ను 'ఎవడు వాడు' అన్నట్లుగా జగన్ మాట్లాడటం ఆయన సంస్కారహీనతకు నిదర్శనమని మండిపడ్డారు. "మోదీకి వ్యతిరేకంగా పోరాడే దమ్ము మీకుందా అని మాణికం ఠాగూర్ విసిరిన సవాలుకు ఇప్పటికీ సమాధానం చెప్పలేదు. మీకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి లిక్కర్ స్కామ్‌పై సంజాయిషీ ఇవ్వండి. నాసిరకం బ్రాండ్లకు ఎందుకు అనుమతి ఇచ్చారో, నగదు రూపంలోనే ఎందుకు అమ్మకాలు జరిపారో వివరించండి" అని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్లే దమ్ము లేదని, పార్లమెంటుకు వెళ్లి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు ఎత్తు గురించి అడిగే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల కోసం అసెంబ్లీలో, దేశం కోసం పార్లమెంటులో పోరాడలేరు కానీ మీదొక పార్టీ, మీరొక నాయకుడు అంటూ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## అనకాపల్లిలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

అనకాపల్లి, : అనకాపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ఎన్.టి.ఆర్ గ్రౌండ్స్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలతో నినాదాలు చేస్తూ సాగిన ఈ ర్యాలీలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఆర్డీవో షేక్ అయేషా, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, క్రీడాకారులు, మహిళలు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా సర్వసభ్య సమావేశం:

విజయనగరం, : విజయనగరం జిల్లా సర్వసభ్య సమావేశం ఇన్ ఛార్జ్ మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్, కలెక్టర్, ఎస్పీ, డీసీసీబీ చైర్మన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం.

# ఇంటింటికీ కిరణ్ కుమార్ ఆదేశం

## సమగ్ర సర్వేపై కలవరాయిలో పరిశీలన

బొబ్బిలి, : బొబ్బిలి మండలం కలవరాయిలో గురువారం డీడీఓ కిరణ్ కుమార్ ఇంటింటికీ వెళ్లి సమిత్వ సర్వే చేయాలని ఆదేశించారు. ఖాళీ స్థలాలు, ఇళ్లను గుర్తించేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందని, డేటాను సమగ్రంగా, తప్పులు లేకుండా సేకరించాలని సూచించారు. అనంతరం ఆయన పారిశుద్ధ్య పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్ పాల్గొన్నారు.

# చిన్నారిపై చిరుత దాడి

యర్రగొండపాలెం, : ప్రకాశం జిల్లాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఓ చిన్నారిపై చిరుత దాడి చేసి గాయపరిచింది. తల్లితో నిద్రిస్తున్న పాపను చిరుత ఎత్తుకెళ్లిందని స్తానికులు వివరించారు. తండ్రి కేకలు వేయడంతో చిన్నారిని చిరుత వదిలేసింది. దోర్నాల మండలం చిన్నారుట్లలో ఘటన చోటు చేసుకోగా, ప్రమాదంలో గాయపడిన చిన్నారిని సుండిపెంట ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు.

## టిడిపి కాలం నాటి గుత్తేదారులకు

# నిధుల మంజూరు

పాతపట్నం, : గత టీడీపీ ప్రభుత్వంలో పనులు పూర్తిచేసి, నిధులు అందక ఇబ్బందులు పడుతున్న గుత్తేదారులకు ప్రభుత్వం సహాయం అందిస్తుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. గురువారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంత నిధులు అవసరమయ్యాయో అధికారులు సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు.

## కోదడ్డ పనసలో అయ్యప్ప

## ఆలయ పంచమ వార్షికోత్సవం ఘనం

నరసన్నపేట, : సారవకోట మండలం కోదడ్డ పనస గ్రామంలో స్వయంభువుగా వెలసిన అయ్యప్ప స్వామి ఆలయ పంచమ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. గురుస్వామి బల్యపల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో గణపతి హోమం, శక్తి అయ్యప్ప హోమం వంటి విశేష పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

# పాలవలసలో పొలం బడి

## రైతులకు కీలక సూచనలు

సోంపేట, : సోంపేట మండలంలోని పాలవలస గ్రామంలో గురువారం పొలం బడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏవో బి. నరసింహమూర్తి, రైతులకు వరి పంటకు ఎరువుల వాడకంపై సూచనలు, సలహాలు అందించారు. ప్రతి రైతు తమ వరి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, అందుకు ఎకరాకు రూ.160 చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఓ ప్రదీప్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఒంగోలులో సిపిఐ రాష్ట్ర మహాసభలు

ఒంగోలు, : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 23 నుండి 25 వరకు ఒంగోలు జిల్లాలో నిర్వహించనున్నాయి.

రాజాం సిపిఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రజా వ్యతిరేక విధానాలకు, దళిత మైనారిటీలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు అందేలా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామన్నారు. 23న భారీ ర్యాలీ, బహిరంగసభ జరుగుతాయి.

## నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో

## ఆక్రమణలపై కఠిన చర్యలు

నెల్లూరు అర్బన్, : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో రోడ్లను ఆక్రమించి నిర్మిస్తున్న కట్టడాలను గుర్తించి, నోటీసులు జారీ చేసి తొలగించాలని కమిషనర్ వై. ఓ నందన్ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం నగరంలో పర్యటించిన ఆయన, రామలింగాపురం అండర్ బ్రిడ్జి వద్ద ఎమ్.ఎస్. ఫ్రూట్ షాపుకు పదివేల రూపాయల జరిమానా విధించారు. ఆక్రమణలను తొలగించి, క్రమబద్ధీకరించాలని అధికారులకు సూచించారు.

## పులిగుండులో నేడు టీడీపీ ట్రాక్టర్ ర్యాలీ
## భారీగా తరలివస్తున్న నాయకులు



చిత్తూరు, : పెనుమూరు మండలంలోని పులిగుండు వద్ద గురువారం టీడీపీ ఆధ్వర్యంలో రైతు సంబర విజయోత్సవ ట్రాక్టర్ ర్యాలీ జరగనుంది. ఈ నేపథ్యంలో జీడి నెల్లూరు నియోజకవర్గంలోని పలు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా ట్రాక్టర్లలో బయలుదేరి పులిగుండు వద్దకు చేరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు “జై తెలుగుదేశం, జై చంద్రబాబు, జై థామస్” అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు: కమీషనర్



మైదుకూరు,: ఆగస్టు 15న జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల కోసం మున్సిపాలిటీ కమీషనర్ శ్రీనివాసుల రెడ్డి గురువారం మైదుకూరు కృష్ణదేవరాయలు కూడలిలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా 100 అడుగుల జెండాను ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ ఎగురవేయనున్నారు. ఈ పరిశీలనలో ఏఈ నిరంజన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్రా, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, నాయకులు ధనపాల జగన్, సొసైటీ చైర్మన్ మారుతీ పాల్గొన్నారు.

## రైతుల కోసం అదనపు యూరియా...




డోన్, : బేతంచర్ల మండలంలో యూరియా కొరతను తీర్చడానికి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కలెక్టర్‌తో మాట్లాడి అదనంగా 20 టన్నుల యూరియాను మంజూరు చేయించారు. గురువారం కొలుములపల్లిలోని రైతు సేవ కేంద్రాల ద్వారా జరిగిన పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని, రైతులకు అందుబాటులో ఉండేలా చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో ఎక్కడైనా యూరియా కొరత ఏర్పడితే, అధికారులతో మాట్లాడి అందుబాటులో ఉండేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## బేతంచర్లలో ఘనంగా
# హార్ ఘర్ తిరంగా ర్యాలీ



డోన్, : ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం బేతంచర్ల పట్టణంలో హార్ ఘర్ తిరంగా ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. ఈ ర్యాలీలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని ప్రజలను దేశభక్తితో ముందుకు నడిపించారు. స్థానికులు, విద్యార్థులు జాతీయ పతాకాలతో ఊరంతా ప్రదర్శన నిర్వహించి దేశభక్తి గీతాలతో వాతావరణాన్ని ప్రేరణాత్మకంగా మార్చారు.

## చెరువును తలపిస్తున్న కార్యాలయాలు



పార్వతీపురం, : అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షాల కారణంగా జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంతం నీటమునిగింది. వర్షపు నీటితో ఆ ప్రదేశం చెరువుల్లా మారిపోయింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరంగా ర్యాలీ కోసం వచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిల్లా పరిపాలన అంతా ఇక్కడినుంచే జరుగుతుండగా, నడిచే దారులు కూడా బాగు చేయలేని పరిస్థితిలో ఉన్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ం

## రాజాం సన్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు




రాజాం, : రాజాం ది సన్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు విద్యార్థుల సందడితో ఘనంగా జరిగాయి. కృష్ణ, గోపిక వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కృష్ణ, కుచేలుని కథ నాటిక రూపంలో ప్రదర్శించి స్నేహం ప్రాముఖ్యతను వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు నృత్యాలతో అలరించారు. ప్రిన్సిపాల్ వై భారతి కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేశారు. వుట్టె కొట్టుట ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## గుత్తి రైల్వే జంక్షన్‌లో ఘర్ ఘర్
# తిరంగా బైక్ ర్యాలీ

గుత్తి, : గుత్తి డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఈ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో గుత్తి రైల్వే జంక్షన్‌లో గురువారం ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాదికా అమృత్ మహొత్సవ్ లో భాగంగా ప్రతి ఇంటిపై మువ్వన్నెల పతాకం ఎగురవేయాలని ఈ సందర్భంగా డీఎంఈ పిలుపునిచ్చారు. బైక్ ర్యాలీ గుత్తి ఆర్.ఎస్.లోని మెయిన్ బజార్ మీదుగా పత్తికొండ రోడ్డులోని శ్రీ జ్యోతీరావ్ పూలే విగ్రహం వరకు కొనసాగింది.

## ఆర్డీటీ పరిరక్షణకు గుత్తిలో నిరసన ర్యాలీ

గుంతకల్లు, : గుత్తిలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)ను పరిరక్షించాలని కోరుతూ, ఆర్డీటీ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి, ఆర్డీటీకి వెంటనే ఎఫ్సీఆర్ఏ రెన్యువల్ చేయాలని వీరన్న, వీరాంజనేయులు, అంజన్ ప్రసాద్, రామదాసు వంటి నాయకులు నినదించారు. ప్రాణాలైనా అర్పించి ఆర్డీటీని కాపాడుతామని వారు ప్రతిజ్ఞ చేశారు.

## గేట్ ఆంజనేయ స్వామిని
# దర్శించుకున్న ఎంపీ పార్థసారథి

పెనుకొండ,: పెనుకొండ పట్టణంలో ప్రసిద్ధి చెందిన గేట్ ఆంజనేయ స్వామిని ఎంపీ బీకే పార్థసారథి గురువారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ పోలీస్ పరేడ్



శ్రీకాకుళం, : స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించనున్న పోలీస్ పరేడ్ ను ఘనంగా చేపట్టాలని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ఆదేశించారు. గురువారం ట్రైల్ రన్ లో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తో కలిసి పరేడ్ ను పరిశీలించారు. శుక్రవారం జరగనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి పోలీస్ అధికారి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం హెచ్చరిక

కదిరి, : కదిరిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ తీవ్రంగా స్పందించారు. ఇతర దేశాల నుండి దిగుమతికి సుంకం లేకున్నా, ఇక్కడి నుండి ఎగుమతిపై సుంకం విధించడంపై ప్రభుత్వాలు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా లైనింగ్ పనులు ఆపి, భూగర్భ జలాల పెంపునకు చర్యలు తీసుకోవాలని రైతులకు అండగా ఉంటామని రామకృష్ణ అన్నారు.

## అన్నదాత ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించిన ఎమ్మెల్యే

కదిరి, : కదిరిలో కూటమి ప్రభుత్వ ‘అన్నదాత సుఖీభవ’ పథకం కింద నగదు జమ అయిన నేపథ్యంలో అన్నదాతల ట్రాక్టర్ ర్యాలీని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి దాదాపు 500 ట్రాక్టర్లతో అన్నదాతలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి కూడా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## లిక్కర్ స్కాం జోలికి నేను వెళ్లలేదు

చంద్రగిరి, : లిక్కర్ స్కాం జోలికి నేను వెళ్లలేదంటూ వైసీపీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గురువారం అన్నారు. అసలు అలాంటి స్కాం దగ్గరికి వెళ్లనని అన్నారు. కానీ, కావాలనే తనను జైల్లో పెట్టి చిత్రహింసలకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెన్ను నొప్పితో బాధపడుతున్నానని, చేయని తప్పునకి శిక్ష అనుభవిస్తున్నానని అన్నారు. లిక్కర్ స్కాం అంటూ సిట్ తప్పుల మీద తప్పులు చేసుకుంటూ వెళ్తోందని ఆరోపించారు.

# కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత
## ట్రాక్టర్ ర్యాలీలో ఎంపీ, ఎమ్మెల్యే పాల్గొన్న వైనం

నగరి, : అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, కూటమి ప్రభుత్వం తరపున గురువారం నగరిలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు స్థానిక నాయకులు, రైతులతో కలిసి ర్యాలీలో పాల్గొని, పథకం అమలు తీరుపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమం ద్వారా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## టమాటా ఆటోను ఢీకొన్న టెంపో: డ్రైవర్‌కు గాయాలు

పలమనేరు, : పలమనేరు పట్టణ పరిధిలోని గుడియాత్తం వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టమాటా లోడుతో గుడియాత్తం వెళ్తున్న ఆటోను వేగంగా వచ్చిన టెంపో ఢీకొట్టడంతో ఆటో ముందు భాగం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో పలమనేరు మండలం సాంబార్ పూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మారుకొండయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన పోలీసులు, క్షతగాత్రుడిని పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మైదుకూరు సహకార సంఘం చైర్మన్‌గా
# పాశం మారుతీ కుమార్

రాజంపేట, : మైదుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ నూతన చైర్మన్ గా పాశం మారుతీ కుమార్, సభ్యులుగా మరికొందరు గురువారం బాధ్యతలు స్వీకరించారు. వారి చేత సీఈవో భాస్కర్ సంతకాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ధనపాల్ జగన్, కూటమి నాయకులు హాజరై నూతన చైర్మన్ కు అభినందనలు తెలిపారు.

## పులివెందుల టీడీపీ విజయంపై
# సీఎం చంద్రబాబు

పులివెందుల,: పులివెందుల విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. పులివెందులలో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయని వ్యాఖ్యనించారు. అందుకే పులివెందులలో 11 మంది నామినేషన్లు వేశారని వివరించారు. పులివెందుల కౌంటింగ్‌లో ఓటర్ల స్లిప్పులు దొరికాయన్నారు. 30 ఏళ్ల తర్వాత ఓటు వేశామని స్లిప్పులు పెట్టారని వివరించారు. జగన్ అరాచకాల నుంచి ప్రజలు బయటపడుతున్నారు సీఎం పునరుద్ఘటించారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాన్ని
# కైవసం చేసుకున్న టీడీపీ

మైదుకూరు, : ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాన్ని సైతం తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానంలో టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డి విజయం సాధించారు. అయితే ఈ విజయం పై అధికారిక ప్రకటన రావాల్సింది. ఇప్పటికే పులివెందుల జడ్పీటీసీ స్థానాన్ని టీడీపీ సొంతం చేసుకున్న తెలిసిందే.

# ప్రజలకు ధైర్యం నూరిపోసాం

కడప, : పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై ఆ పార్టీ నేత బీటెక్ రవి స్పందించారు. గతంలో పులివెందులలో ఓటు వేయాలంటే భయం ఉండేదని, కానీ ఈసారి ప్రజలకు ధైర్యం నూరిపోసామన్నారు. స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు వేసినట్లు చెప్పారు. జగన్‌కు బుద్ధి చెప్పాలన్న ఆలోచనతో పాటు, టీడీపీ అమలు చేసిన పథకాలు విజయంలో కీలకమయ్యాయని చెప్పారు. ప్రజాస్వామ్యంగా ఎన్నికలు జరిగితే టీడీపీకి మద్దతే వస్తుందని ఈ ఫలితాలు చూపిస్తున్నాయని మంత్రి రాంప్రసాద్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## అనకాపల్లి జిల్లాలో దారుణ ఘటన

అనకాపల్లి, : అనకాపల్లి జిల్లాలో దారుణం ఘటన గురువారం వెలుగులోకి వచ్చింది. సబ్బవరం వద్ద గుర్తు తెలియని గర్భవతి మృతదేహం సంచలనం సృష్టించిది. మృతదేహం ఉందని సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. గొంతు నులిమి పీక కోసి హత్య చేసినట్లుగా భావిస్తున్నారు. అయితే ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఇష్టానుసారంగా వ్యాఖ్యలు సరికాదు

నర్సీపట్నం, : పులివెందులలో ఓడిన తర్వాత జగన్ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సబబు కాదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు విమర్శించారు. ప్రజాస్వామ్యంపై జగన్ మాట్లాడటం అసహ్యంగా ఉందన్నారు. సీఎం గా ఉన్న సమయంలో ఆయన ఎన్నో అరాచకాలకు పాల్పడ్డారని, నామినేషన్లు వేయలేని పరిస్థితిని సృష్టించారని ఆరోపించారు. సెప్టెంబర్ 17 లేదా 18 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయని తెలిపారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు రావాలని, రాకపోతే వారి ప్రశ్నలు ఇతర పార్టీలకు కేటాయిస్తామని హెచ్చరించారు.

## ఎలమంచిలి వైయస్సార్ కాంగ్రెస్ ఇన్చార్జిగా ధర్మశ్రీ నియాకం

ఎలమంచిలి, : ఎలమంచిలి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా సీనియర్ నేత ధర్మశ్రీ నియాకంపై గోకివాడ సర్పంచ్ నీరుకొండ శారదవెంకట సూర్యనారాయణ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ధర్మశ్రీ నేతృత్వంలో నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తారని, వచ్చే ఎన్నికల్లో కరణం ధర్మశ్రీని అత్యంత మెజారిటీతో గెలిపిస్తామని ఆయన అన్నారు. రాంబిల్లి, ఎలమంచిలి, మునగపాక, అచ్యుతాపురం నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రిజిస్టర్ బోర్డు మెంబర్లకే
## జెండా ఆవిష్కరణకు అవకాశం ఇవ్వాలి

**- బోర్డు డైరెక్టర్స్- జెడి మోసెస్,జాకబ్ చిన్నప్ప**




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** డబుల్ పుర లోని ప్రతిష్టాత్మకమైన క్రైస్తవ సంస్థ భారత్ బైబిల్ కాలేజీలో చట్ట ప్రకారం ఫౌండర్ డైరెక్టర్స్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో గుర్తింపు ఉన్న బోర్డు మెంబర్లకు మాత్రమే నేటి స్వాతంత్ర దినోత్సవ వేడుకల జెండా ఆవిష్కరణకు అవకాశం ఇవ్వాలని కోరుతూ, సైబరాబాద్ సీపీ, మేడ్చల్ డిసిపి, మేడ్చల్ ఏసిపి మేడ్చల్ సిఐ లకు వినతిపత్రం ఇచ్చారు. స్వాతంత్ర దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని అనధికారిక, ప్రొబేషనరీ హోదాలో ఉంటూ, పలు ఆర్థిక నేరాలు , అవినీతి కార్యక్రమాలు చేస్తున్న జోబు ఎల్ రెడ్డికి అవకాశం ఇవ్వద్దని కోరారు. బి బి సి సంస్థల ఆస్తులను అమ్మేందుకు కుటిల ప్రయత్నం చేస్తున్న జాబ్ ఎల్. రెడ్డి అతనికి సహకరిస్తున్న వారికి ఏమాత్రం అవకాశం కల్పించొద్దని కోరారు రాజ్యాంగ ప్రకారం జెండా ఎగరవేసే బాధ్యత చట్టప్రకారం అనుమతి ఉన్న డైరెక్టర్లకే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ జెండాతో పాటు చట్టానికి, భారత్ బైబిల్ కాలేజీ బైలాసు కు, క్రైస్తవ మత విశ్వాసాలకు అవమానకరంగా ఉంటుందని భావించాల్సి ఉంటుందని వారు తెలిపారు. నేటి కార్యక్రమానికి రిజిస్టర్ బోర్డు డైరెక్టర్లకు అవకాశం ఇవ్వాలని, ఈ సందర్భంగా ఉద్రిక్తతలు తలెత్తకుండా ఉండేందుకు పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. .త్వరలో సబ్ రిజిస్టర్ వద్ద సర్టిఫైడ్ కాపీలు తీసుకొని డిసిపి ని కలవనున్నామని సెబాస్టియన్, ప్రసన్నకుమార్, ఆమోస్, జెడి మోసెస్, జాకబ్ చిన్నప్ప తెలిపారు.

## ఘనంగా స్కూల్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సైన్సెస్ ప్రథమ వార్షికోత్సవం



**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి మున్సిపల్ పరిధి మైసమ్మగూడ లోని మల్లా రెడ్డి విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ సైన్సెస్ తమ ప్రథమ స్నాతకోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఐన్‌స్టీన్ బ్లాక్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోస్ట్ గ్రాడ్యుయేట్,అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు డిగ్రీ ల ను అందించారు.
స్నాతకోత్సవ వేడుకలు ఘనమైన విద్యా ప్రదర్శన ఊరేగింపు మరియు ఉత్సవ జ్యోతిప్రజ్వలనతో ప్రారంభమయ్యాయి. ఇవి జ్ఞాన దీప్తికి, జీవితాంతం అభ్యాస తపనకు ప్రతీకలుగా నిలిచాయి. మల్లా రెడ్డి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపక చైర్మన్ మాజీ మంత్రి ఎమ్మెల్యే సీహెచ్ మల్లా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పట్టభద్రులు తమ వృత్తిపరమైన ప్రయాణంలో సేవ, ఆవిష్కరణలు, విలువలను మార్గదర్శక సూత్రాలుగా ఎప్పటికీ పాటించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ సిహెచ్ కల్పనా రెడ్డి, వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి ఎస్ కే రెడ్డి రిజిస్టర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, కార్యదర్శి సీహెచ్ మహేందర్ రెడ్డి అధ్యక్షులు , డాక్టర్ సిహెచ్. భద్రారెడ్డి, డైరెక్టర్. సిహెచ్. షాలిని రెడ్డి డైరెక్టర్, డా. సిహెచ్. ప్రీతి రెడ్డి, డీన్ డాక్టర్. అపర్ణ శ్రీకంఠం, డాక్టర్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ సి.హెచ్. ప్రీతిరెడ్డి అలైడ్ హెల్త్‌కేర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సేవ అంకిత భావంతో శాస్త్రీయ నైపుణ్యాన్ని మిళితం చేస్తూ, వారి భవిష్యత్ వృత్తులలో మార్పుకు జ్యోతులు కావాలని పిలుపునిచ్చారు. డీన్లు డాక్టర్ అపర్ణ శ్రీకంఠం మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ రంగం యొక్క క్రియాశీలక, అభివృద్ధి చెందుతున్న సవాళ్లను పరిష్కరించడానికి అవసరమైన జ్ఞానం, అనుకూలతతో కూడిన అత్యంత నైపుణ్యం, నైతికంగా ప్రపంచవ్యాప్తంగా సమర్థులైన ఆరోగ్య సంరక్షణ నిపుణులను అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. డాక్టర్ మహమ్మద్ రఫీ, డీన్-ఫిజియోథెరపీ సేవ అంకిత భావం తో గ్రాడ్యుయేట్‌లను అభినందిస్తు, గ్రాడ్యుయేషన్ విద్యాపరమైన విజయాన్ని మరియు వ్యక్తిగత ఎదుగుదలను ప్రతిబింబిస్తుందని, వారి వృత్తులలో సమగ్రత, సేవను నిలబెట్టాలని కోరారు.
ఈ వేడుకలో స్నాతకోత్సవ ప్రతిజ్ఞ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు, పీజీ, యుజి విద్యార్థులకు అధికారికంగా డిగ్రీ పట్టాల ప్రధానం చేశారు..

## కాంగ్రెస్ పార్టీ ని భవిష్యత్తులో ప్రజలలోకి తీసుకువెళ్దాం: వైఎస్ షర్మిల రెడ్డి



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులుపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి సమీక్షా సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి పాల్గొనడం జరిగినది.ఈ సమావేశం నందు భవిష్యత్తులో పార్టీ నీ ప్రజలలోకి తీసుకువెళ్లడానికి ఏ విధమైనటువంటి కార్యాచరణ రూపొందించాలి, అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు సైనికుల వలె పని చేసి పార్టీ పునర్నిర్మాణం చేయాలని పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా నియమింపబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా నియమితులైన జేడీ శీలం మరియు మస్తాన్ వలి గార్లను ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఫయాజ్, జిల్లా ఓబీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీను గౌడ్, భాస్కర్ రెడ్డి, బాలరాజు రెడ్డి,రజ్జిక్, తదితరులు పాల్గొన్నారు.

### ముగ్గురు తహసిల్దార్లను సన్మానించిన
## తెలంగాణ రెవెన్యూ అధికారుల సంఘం



**జగిత్యాల జిల్లా (ప్రశ్న న్యూస్)** జగిత్యాల జిల్లాలో ఇటివలే నాయబ్ తహసీల్దార్ నుండి తహసీల్దార్ గా ప్రమోషన్ పొందిన కోడిమ్యాల తహసీల్దార్ మండలోజు కిరణ్ కుమార్, బుగ్గారం తహసీల్దార్ లకవత్ తిరుపతి నాయక్, జగిత్యాల రూరల్ మండలం తహసీల్దార్ అరుణ్ కుమార్ ను, రాష్ట్ర



నాయకులు నాయబ్ తహసీల్దార్ గంద్ర రాజేందర్ రావు ఆధ్వర్యములో తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జగిత్యాల యూనియన్ ఘనంగా సన్మానించారని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా సంఘం అధ్యక్షులు గాలిపెల్లి అరుణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చిట్యాల భూమయ్య, అసోసియేట్ అధ్యక్షులు దుస రాజశేఖర్, ప్రచార కార్యదర్శి పంగ రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి రాజేందర్ రావు, సీనియర్ సహాయకులు రంగారావు, ట్రెజరర్ నరేందర్, రాష్ట్ర సభ్యులు రాజేంద్ర ప్రసాద్, మహిళ ఉపాధ్యక్షురాలు అర్చన పాల్గొన్నారు.

## వినాయక చవితి కి సిద్ధమవుతున్న విగ్రహాలు



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తి లో వినాయక చవితి సందర్భంగా కళాకారుల కొంచెం నుండి చక్కటి రంగులను సింగారించుకున్న కళాత్మక వినాయకుని విగ్రహాలు వినాయక చవితి పండుగకు సిద్ధం అవుతున్నాయి. ఏడాదికి ఒకసారి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో సిద్ధం చేసే విగ్రహాలకు ఎనలేని గిరాకీ ఉన్నది. మట్టి విగ్రహాలు కన్నా ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో సిద్ధం చేసిన రంగు రంగుల వినాయక విగ్రహాలు అంటే శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకు,అదేవిధంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఇష్టం. వినాయక చవితి అంటేనే వీధి వీధినా అందమైన ప్రథమ గణాధిపతి వినాయక విగ్రహాలను ప్రతిష్టించడానికి పేద, ధనిక భేదము లేకుండా పోటీ పడుతుంటారు. వినాయక చవితి పండుగకు రకరకాల సైజుల్లో వినాయక ప్రతిమలకు రంగులు అలంకరించి వినాయక విగ్రహాలను విక్రయించటం చాలా ఏళ్లుగా కొనసాగుతూ వస్తుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న హౌసింగ్ బోర్డ్ కాలనీ జాతీయ రహదారి ప్రక్కన వినాయక విగ్రహాలు అందరిని ఆకట్టుకునేలా రాజస్థాన్ చెందిన కూలీలు సిద్ధం చేస్తున్నారు.

## రామలింగాపురం అండర్ బ్రిడ్జి
## సి.సి. రోడ్డు పనులకు శంకుస్థాపన

నెల్లూరు రూరల్,: నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్‌లో, రామలింగాపురం అండర్ బ్రిడ్జిలో 59 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సి.సి. రోడ్డు పనులకు నగర కార్పొరేషన్ కమిషనర్ వై. ఓ. నందన్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే 45 రోజుల పాటు రామలింగాపురం అండర్ బ్రిడ్జి మూసివేయబడుతుందని తెలిపారు.

## జలమయమైన పోకలగూడెం రహదారి

అశ్వారావుపేట, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం పోకలగూడెం గ్రామంలోని ప్రధాన రహదారి వర్షాల కారణంగా పూర్తిగా జలమయం అయింది. దీనిపై బీజేపీ నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ (గడ్డం శ్రీను) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రోడ్డుపై ఉన్న చెరువులో చేపలు పంపిణీ చేయాలని సూచించడాన్ని ఆయన విమర్శించారు. డ్రైనేజీ పనులు చేపట్టకుండా, వరద నీటిని అడ్డుకోవడానికి కాలువలు తీయలేకపోతున్నారని, పేదోడికి ఒక న్యాయం, ఉన్నోడికి ఒక న్యాయం అంటూ అధికారుల నిర్లక్ష్యాన్ని ఆయన ప్రశ్నించారు

## భద్రాద్రిలో మంత్రి తుమ్మల చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ

భద్రాచలం, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో జరగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ప్రభుత్వం విడుదల చేసిన జిల్లాల వారీగా పతాకాలను ఆవిష్కరించే మంత్రుల జాబితాలో భాగంగా, ఆయన పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు.

## భక్తుల కానుకలతో భద్రాచలం దేవస్థానం కళకళ

కొత్తగూడెం, : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి భక్తులు భారీగా విరాళాలు అందించారు. ఖమ్మంకు చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు, రాధ దంపతులు శాశ్వత నిత్యాన్నదానానికి రూ. 1,00,100, శ్రీరంగం వకుళ భాష్యం రూ. లక్ష చెక్కును ఆలయ ఈఓకు సమర్పించారు. హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ఏఏ కామేశ్వరరావు, అవసరాల విజయలక్ష్మి దంపతులు రూ. ఆరు లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వామివారికి కానుకగా ఇచ్చారు. దాతలకు ఆలయ ఈఓ రశీదులు అందజేశారు.

### బీజేపీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో
## రహదారులపై నిరసన

ఇల్లందు, : బూర్గంపాడు మండలంలోని సారపాక గ్రామపంచాయతీలో అంతర్గత రహదారులు అధ్వానంగా తయారవ్వడంతో, స్థానిక బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. సారపాకలోని మసీద్ రోడ్ లో గుంతల వద్ద నాయకులు నిరసన తెలిపారు.

రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల వెంకటరెడ్డి, బెజ్జంకి కనకాచారి, కేసగాని శ్రీనివాస్ వంటి నాయకులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంలో బీజేపీ తిరంగా ర్యాలీ

పినపాక,: ఎర్రుపాలెం మండలంలో స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ గురువారం అట్టహాసంగా జరిగింది.
మండల అధ్యక్షులు కొమ్మినేని కృష్ణారావు, కిసాన్ కార్యవర్గ సభ్యులు నరసింహారావు, సీనియర్ నాయకులు అనుమోలు సురేష్, ఎస్సీ మోర్చా సభ్యులు కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కత్తి రవి, కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు అచ్చారావు, కాల్సన్, రాంబాబు, గరికపాటి పురుషోత్తం, కే రాంబాబు, మురళి, జస్వంత్, మోహన్ రావు, ప్రవీణ్, లింగయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బీద బిడ్డల చదువంటే మంత్రికి చులకన

- కక్ష్యతోనే డిగ్రీ కళాశాలను దూరంగా కట్టించిండ్లు
- ఎవరూ ప్రయోజకులు కాకూడదన్నదే వాళ్ల ఆలోచన
- కుట్రలు కుతంత్రాలు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబం
- జేఎన్‌టీయూ ఎవరికి ఉపయోగపడుతాందో జవాబు చెప్పాలే
- కేసుల్లో ఇరికించే ప్రయత్నాలకు భయపడేది లేదు
- బీదబిడ్డలు చదవే విద్యాలయాలను బలోపేతం చేయాలి
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**మంథని ( ప్రశ్న న్యూస్)** బడుగు బలహీనవర్గాల బిడ్డలు చదువకునే డిగ్రి, జూనియర్, ప్రైమరీ, అంగన్‌వాడీ కేంద్రాలాంటి నిలయాలంటే మంత్రికి చులకనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. గురువారం మంథని మండలం మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రికళాశాలను ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆనాడు డిగ్రి కళాశాల మంజూరీ చేయాలని మంథని కి చెందిన కొండెల మారుతి ఆమరణ నిరాహర దీక్ష చేపట్టితే ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. అయితే తన తండ్రి ప్రమేయం లేకుండానే డిగ్రి కళాశాల వచ్చిందని కక్ష్యతో మంథనికి దూరంగా మల్లెపల్లిలో నిర్మించారని ఆయన అన్నారు. బీదబిడ్డలు చదువుకుని ప్రయోజకులు అవుతారని, అలాంటిది జరుగకూడదనే ఆలోచనతోనే ఊరికి దూరంగా ఏర్పాటు చేయించిన చరిత్ర మంత్రిదేనని ఆయన ఆరోపించారు. ఎక్కడ ప్రసంగించినా మంథనికి జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలను తీసుకువచ్చానని మంత్రి గొప్పలు చెప్తుంటారని, జేఎన్‌టీయూ కళాశాలలో 1118మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల వారు చదువుకుంటే మంథనికి చెందిన వాళ్లే కేవలం 72మంది మాత్రమే ఉన్నారన్నారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో వంద మందిలో కేవలం 16మంది మాత్రమే మంథని వాళ్లు చదువుకోవడం విడ్డూరమన్నారు. మంత్రి తీసుకువచ్చిన కళాశాలలు ఎవరికి ఉపయోగపడుతున్నాయో ఆలోచన చేయాలన్నారు. గతంలో ప్రభుత్వ డిగ్రి కళాశాలలో విద్యార్థుల సంఖ్య 360ఉంటే రానురాను 120కి చేరిందని, ఈ కళాశాలలో చదువుకునేందుకు విద్యార్థులు రాకుండా చేస్తున్నారని అన్నారు. మంత్రిగా అయిన తర్వాత ఒక్కసారి కూడా కళాశాలను సందర్శించి సమస్యలు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు తీసుకువచ్చినా పర్మినెంట్ బిల్డింగ్ , హస్టల్ వసతి లేదని, అంతేకాకుండా ఈ కళాశాలకు అనుబంధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలో తీసుకురావాలని ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. కేవలం నోట్ల సంచులు తీసుకువచ్చి ఓట్లు వేయించుకుని అధికారం చేజిక్కించుకోవడం తప్ప ఇక్కడి బీదబిడ్డల గురించి ఆలోచన చేసిన పాపన పోవడం లేదన్నారు. ఎవరైనా ఎదురుతిరిగితే గంజాయి పెట్టించి ఇరింకించడమో, ఏదైనా కేసులు పెట్టడం తప్ప ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను బలోపేతం చేసే ఆలోచన లేదన్నారు. కుట్రలు, కుతంత్రాలకు నిలువెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబమని, గంజాయి కుట్రలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన చరిత్ర మంత్రిదేనన్నారు. చదువులను ప్రోత్సహిస్తామని గొప్పలు చెప్పే మంత్రి చదువుకునే బిడ్డలకు ఎక్కడ ప్రోత్సహం అందిస్తున్నాడోచెప్పాలన్నారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే కేసులు పెట్టించడం తప్ప చేసిందేమి లేదని, కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేసినా తాను భయపడనని, తన కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని, దుద్దిళ్ల కుటుంబం నీతి నిజాయితిని ప్రజలు ముందు ఉంచుతానని అన్నారు. సమాజాన్ని వాడుకుని మోసం చేయడం కాదని, చిత్తశుద్ది ఉంటే డిగ్రి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరీ చేసిన బిల్డింగ్‌ను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే పేద విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తే డిగ్రి కళాశాలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, అలాంటి ఆలోచన చేయాలని ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఏ గోలపు శంకర్ గౌడ్, రాజు గౌడ్, ఆరేపల్లి కుమార్, గోనె శ్రీనివాసరావు, కన్నవేన శ్రీనివాస్, పుప్పాల తిరుపతి, తగరం శంకర్ లాల్, వేముల లక్ష్మణ్, పిల్లి సత్తయ్య, ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**జక్రాన్ పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ రూరల్ జక్రాన్ పల్లి ఆగస్ట్ 14 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందని అన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తుందని, కేంద్రం మాత్రం బీసీల పట్ల వ్యతిరేకంగా ఉందని అన్నారు. బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు.అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు ఆమోదించామని, గవర్నర్ ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపి పార్టీ వారిని ప్రజలు నమ్మకూడదని, బిజెపి వాళ్లు ఎలక్షన్ల ముందు రాముడు పేరు చెప్పి ప్రచారం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ , సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను రాజు చేశారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, బోనస్, పంట రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ వేయడం జరిగిందని, నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అర్గుల్ గ్రామంలో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులు తో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి 1,06,75,000 నిధులను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మ గిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో ఆరుగురికి 5 ఏళ్ల జైలు శిక్ష

**– వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్**



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరి గ్రామంలో 2020 డిసెంబర్‌లో జరిగిన భూవివాద హత్యాయత్నం కేసులో ఆరుగురికి 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజయ్ కుమార్ జాధవ్ గురువారం తీర్పు వెలువరించారని వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ గురువారం వెల్లడించారు. అప్పటి వేములవాడ సి.ఐ వెంకటేష్ దర్యాప్తు, ప్రస్తుత సి.ఐ వీరప్రసాద్ పర్యవేక్షణలో విచారణ సాగగా, ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజి రెడ్డి వాదనలు వినిపించారు. కేసులో కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం కృషి

**– ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**– లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 40 మంది లబ్ధిదారులకు రూ.12.93 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ హబ్‌గా అవతరించిందని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ ప్రాంతానికి రూ.22 కోట్లకు పైగా సహాయం మంజూరు చేశామని, గత 10 ఏళ్లలో రూ.400 కోట్ల పంపిణీ జరిగితే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.800 కోట్ల సహాయం అందజేశామని విప్ వెల్లడించారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలి



**నాచారం(ప్రశ్న న్యూస్)** 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం వైజయంతి థియేటర్ వద్ద పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు కార్యకర్తలు.ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి జాతి ఐక్యతను చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, యోగేశ్వర్ రెడ్డి, మోరా నరసింహారెడ్డి, క్రాంతి కుమార్, వేణుగోపాల్, సురేందర్ స్వామి, మంజుల వాణి, లక్ష్మారెడ్డి, యాదగిరి, దర్శనలా వెంకటేశ్వర్లు, కరీంమ్, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, సగ్గ యాదగిరి, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి ప్రమాదాలను నివారించాలి

**– ప్రజాసంఘాల డిమాండ్**



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపూరి క్రాస్ వద్ద వొల్లాల సత్యనారాయణ కు చెందిన లారీ ఢీకొనడంతో రోడ్డు ప్రమాదంలో పెద్దపల్లి జిల్లా కనగర్తి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది సంఘటన స్థలాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్య సందర్శించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గంగాపురి మూల మలుపు వద్ద వరుసగా అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని ఈ మూల మలుపు ప్రమాదాలకు నిలయంగా మారి అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో జరిగిన ప్రమాదాల పట్ల ఆనాడు ప్రజాసంఘాలు ఆర్ అండ్ బి అధికారులకు మున్సిపల్ అధికారులకు అనేకమార్లు తెలియజేసినప్పటికీని పట్టించుకోవడంలేదని విమర్శించారు ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పోతే కళ్ళు తెరుస్తారని ప్రశ్నించారు ఈ మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు, సిసి కెమెరాలు ,ట్రాఫిక్ సిగ్నల్స్ , సెంట్రల్ లైటింగ్ మరియు ఫౌంటెన్ ఏర్పాటుచేసి హెచ్చరిక బోర్డులు పెట్టి ప్రమాదాలు జరగకుండా నివారించాలని డిమాండ్ చేశారు మృతి చెందిన యువకుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి తీవ్రంగా గాయాలైన తిప్పని అభిలాష్ కు వైద్యం అందించి ఈ ప్రమాదానికి కారణమైన లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## జాతీయ జెండాతో శ్రీకాళహస్తిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా జాతీయ జెండా పట్ల గౌరవాన్ని పెంపొందించడం లక్ష్యంగా కోలా ఆనంద్ ఆధ్వర్యంలో గురువారం హర్ ఘర్ తిరంగా ర్యాలీలో.నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు తిరుపతి జిల్లా,శ్రీకాళహస్తి పట్టణం నందు కోలాహలంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ. కోలాహలంగా అంగరంగ వైభవంగా శ్రీకాళహస్తిలో మువ్వన్నెల జెండాల ర్యాలీ దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజల ఐక్యత కోసమే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు భాగంగా జాతీయ జెండా తో శ్రీకాళహస్తి పట్టణం లోని కోలా ఆనంద్ రాష్ట్ర కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ ఆగష్టు 13 నుంచి 15 వరకు తిరంగా ర్యాలీ మరియు ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగురవేద్దాం మన దేశ ఐక్యతను చాటుకుందాం అనే నినాదంతో జాతీయ జెండాను ప్రతి ఇంటికి, ప్రతి ఒక్కరి గుండెకు చేరే విధంగా మువ్వన్నెల జెండాలను భారీగా చేత పట్టుకొని పురవీధుల్లో త్రివర్ణమయంతో భారత్ మాతా కీ జై ర్యాలీ నిర్వహించారు.దేశభక్తిని చాటుతూ హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బిజెపి నాయకుడు కోలా ఆనంద్, స్కూల్ విద్యార్థుల తో కలసి జై భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ నిర్వహించారు భారతదేశ స్వతంత్రం కోసం లెక్కలేనన్ని స్వాతంత్ర సమరయోధులు, అమరవీరులు చేసిన అత్యున్నత త్యాగాలను అందరికీ గుర్తు చేశారు.కోలాహలంగా మువ్వన్నెల జెండాలు ఊపుతూ అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా మువ్వన్నెల జెండాలతో ఘర్ తిరంగా అంటూ భారతీయ జనతా పార్టీ సూచనలు మేరకు ర్యాలీ యాత్ర భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది.తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అతిధిగా పాల్గొని, రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ మరియు తిరుపతి జిల్లా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాల కమిటీ కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,బి.జె.పి.పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలాషులు,స్కూలు,కాలేజీ విద్యార్థి,విద్యార్థినుల నడుమ అత్యంత వైభవంగా ఘనంగా భారీసంఖ్యతో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమం జరిగింది ఇటువంటి కార్యక్రమాల ద్వారా వారి జ్ఞాపకాలను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.

## అమ్మాయి వెంట పడొద్దు అన్నందుకు యువకుడిపై అల్లరి మూక దాడి



**పాల్వంచ (ప్రశ్న న్యూస్)** బంధువుల అమ్మాయి వెంట పడొద్దు అన్నందుకు యువకుడిపై అల్లరి మూక దాడికి తెగబడింది. నడిరోడ్డు మీద పిడుగుద్దులతో విచక్షణారహితంగా దాడి చేశారు.పాల్వంచ వికలాంగుల కాలనీ కి చెందిన నరేష్ అనే ఎలక్ట్రీషియన్ గురువారం పని నిమిత్తం పాల్వంచ అంబేద్కర్ సెంటర్ నుండి వెళ్తున్న సమయంలో ముందుగానే ప్రణాళిక వేసుకుని దమ్మపేట సెంటర్ కి చెందిన యువకులు మాటు వేసి విచక్షణ రహితంగా నరేష్ పై దాడి చేశారు.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని దాడి చేస్తున్న యువకులను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, ఒక దశలో పోలీసులను కూడా నెట్టివేసి నరేష్ పై దాడి చేసేందుకు ప్రయత్నించారు.మొత్తానికి పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి దాడి చేసిన యువకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. దాడి చేసిన యువకులు మత్తులో ఉన్నట్లు తెలుస్తోంది.

## బీజేపీ నాయకుడు రఘుపతి గౌడ్ నూతన గృహప్రవేశం లో పాల్గొన్న పలువురు నేతలు



**నాచారం(ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర బిజెపి ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బొమ్మగాని రఘుపతి గౌడ్ నవనీత గార్ల గృహప్రవేశం వేడుకలలో పలువురు నేతలు పాల్గొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ చైర్మన్ సరికొండ కర్ణాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల కేశవనాదం గౌడ్, హబ్సిగూడ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కైలాస్పతి గౌడ్ తో పాటు వివిధ పార్టీ నాయకులు వివిధ కాలనీ సంఘాల నేతలు పాల్గొని రఘుపతి గౌడ్ నవనీత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్కూళ్ల ప్రారంభ సమయాన్ని మార్చాలి: గడ్డం శ్రీరామ్



**తార్నాక(ప్రశ్న న్యూస్)** తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ , ప్రైవేటు ముఖ్యంగా గురుకులాల్లో స్కూల్ ప్రారంభ సమయం 8 గంటల నుంచి 9 గంటలకు నిర్ణయించాలని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీ రామ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ గురుకులాలలో కొన్ని ప్రైవేట్ స్కూళ్లలో విద్యార్థులను 8 గంటలకల్లా స్కూల్లోకి పంపించడం జరుగుతుందన్నారు. దీనివల్ల విద్యార్థులు అనేక శారీరక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. గురుకుల హాస్టల్స్ లో ఒకే సారి 300 మంది విద్యార్థులు రెడీ కావాలంటే సమయం పడుతుంది. అంతే కాకుండా గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి అని అన్నారు. తక్షణమే ప్రభుత్వం దీనిపైన దృష్టి సారించి 9 గంటలకు స్కూల్లు ప్రారంభమయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఈ విషయమై పలుమార్లు చీఫ్ సెక్రటరీలకు విజ్ఞప్తి చేసినా కూడా పట్టించుకోలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో యూనివర్సిటీ కార్యదర్శి ఇస్లావత్ రాజేష్, ఇంజనీరింగ్ కాలేజీల కార్యదర్శి ఇస్లావత్ వరుణ్ కుమార్, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి వంశీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ర్యాలీ ఎమ్మెల్యే



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** అన్నదాత సుఖీభవ పథకంలో రైతన్నలకు ప్రభుత్వ సహాయం సంపూర్ణంగా అందడాన్ని హర్షిస్తూ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ర్యాలీ నిర్వహించారు. ఎద్దుల బండిలో ఎమ్మెల్యే ఎక్కి ర్యాలీ చేస్తూ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. రైతులు ట్రాక్టర్లు తో ర్యాలీ చేశారు. చంద్రబాబు సీఎం అయితే వర్షాలు పడవని అసత్య ప్రచారాలకు నేడు నిండిన ప్రాజెక్టే పొంగిపొర్లుతున్న చెరువులే చంద్రబాబు రైతు పక్షపాతని చెప్తున్నాయని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. 79 ఏళ్లకు పులివెందుల ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని జగన్మోహన్ రెడ్డి అనైతిక ప్రవర్తనకు ప్రజల చెంప పెట్టు వంటిదని ఎమ్మెల్యే అన్నారు.శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు ర్యాలీ చేపట్టారు. రాష్ట్రంలో అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడి నిధులు సంపూర్ణంగా జమ కావడాన్ని హర్షిస్తూ శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రైతులతో కలిసి ర్యాలీ జరిపారు. శ్రీకాళహస్తి ఊరందూరు నుంచి ఎమ్మెల్యే ఎద్దుల బండి ఎక్కి ర్యాలీలో పాల్గొనగా, రైతులు ట్రాక్టర్లు తో ర్యాలీ చేశారు. పట్టణ పురవీధుల్లో రైతు ప్రదర్శన నిర్వహించారు.

ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే లక్ష్యంగా రైతులను సంపూర్ణంగా ఆదుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్నదాత సుఖీభవ నిధులు అందించారన్నారు. చంద్రబాబు వస్తే కరువు వస్తుందని అసత్య ప్రచారాలకు నేడు ప్రాజెక్టులు సంపూర్ణంగా నిండడం, చెరువులు పొంగిపొర్లడం గమనిస్తే బాబు రైతుబిడ్డగా నిరూపితమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు వీధుని పడితే నేడు రైతుకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దేశానికి 79 సంవత్సరాలు క్రితం స్వాతంత్ర్యం వస్తే పులివెందుల ప్రజలకు 79 ఏళ్లకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగితే జగన్మోహన్ రెడ్డి సొంత ఊరులో డిపాజిట్ కోల్పోవడం గమనిస్తే రప్ప రప్ప నాయకుడికి ప్రజలు చంపపెట్టు వంటి తీర్పు ఇచ్చారన్నారు. టిడిపి ఘన విజయం ప్రజాస్వామ్య విజయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు రైతు నాయకులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపో నుండి అరుణాచలంకు బస్సు




**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ బస్ డిపో నుండి అరుణాచలం కు బస్సు ప్రత్యేకంగా బయలుదేరి వెళ్ళింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా డిఏం సుధాకర్ అసిస్టెంట్ మేనేజర్ రామారావు అసిస్టెంట్ ఇంజినీర్ స్నేహలత వెల్ఫేర్ మెంబెర్ భూంరెడ్డి విజలన్స్ ఆఫీసర్ ప్రదీప్ డిపో సోషల్ మీడియా ఇంచార్జి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ అరుణాచలం గిరి ప్రదర్శన కోసం మేడ్చల్ నుండి అరుణాచలం కు ప్రత్యేక బస్సు ను నడుపుతున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తను నాకు ఫ్రెండ్ మాత్రమే..



ఈ మధ్య ధనుష్, మృణాళ్ ఠాకూర్ ప్రేమలో ఉన్నారంటూ ఓ వార్త సోషల్ మీడియాలో బలంగా వినిపిస్తున్నది. అజయ్ దేవగన్ 'సన్నాఫ్ సర్దార్ 2' మూవీ స్క్రీనింగ్‌కు ధనుష్ హాజరయ్యారు. పైగా స్క్రీనింగ్ టైమ్‌లో మృణాళ్ చేయిపట్టుకొని మీడియా కంట పడ్డారు. దీనితోపాటు ధనుష్ 'తేరే ఇష్క్ మే' సినిమా పార్టీలో సైతం మృణాళ్ ప్రత్యక్షమవ్వడంతో ఈ సందేహాలు బలపడ్డాయి. ఇటీవలే ధనుష్ తన భార్య ఐశ్వర్యకు విడాకులివ్వడం, మృణాళ్‌తో చేరువగా కనిపించడంతో సోషల్ మీడియా వీరులంతా రెచ్చిపోతున్నారు. దాంతో మృణాళ్‌కు ఈ విషయంపై స్పందించక తప్పలేదు. ' ధనుష్ నాకు ఫ్రెండ్ మాత్రమే. 'సన్నాఫ్ సర్దార్ 2' స్క్రీనింగ్‌కి తనని నేను పిలవలేదు. అజయ్ దేవగన్ పిలిచారు. 'తేరే ఇష్క్ మే' పార్టీకి వెళ్లడానికి కారణం కృతి సనన్. తను నా ఫ్రెండ్. దయచేసి ఊహించి రాయొద్దు.' అంటూ సీరియస్‌గా చెప్పింది మృణాళ్‌ఠాకూర్.

# ఇలాంటి సిత్రాలు రజనీకే సాధ్యం



సినిమాల్ని దక్షిణాది ప్రజలు ఎంతలా ఇష్టపడతారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సినిమా వారి జీవితాల్లో ఒక భాగంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే.. సినిమా మీద అభిమానం ఒక ఎత్తు.. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ మీద ఉండే ప్రేమ మరో లెవల్. ఆయన సినిమా విడుదల అవుతుందంటే.. ఆ సందర్భంగా చోటు చేసుకునే హడావుడి ఒక రేంజ్ లో ఉంటుంది. కొన్ని క్రేజీ సినిమాల విడుదల వేళ.. అది పీక్స్ కు వెళుతుంది. సిల్వర్ స్క్రీన్ మీద మరే హీరోకు సాధ్యం కాని క్రేజ్ రజనీకాంత్ సొంతం.ఆయన తాజా మూవీ కూలీ. ఈ సినిమా విడుదల సందర్భంగా చోటు చేసుకుంటున్న ఆసక్తికర పరిణామాలకు కొదవ లేదు. ఇప్పటికే ఈ సినిమా విడుదల వేళ.. ఆఫీసులకు సెలవులు ఇచ్చేశాయి పలు కంపెనీలు. ఈ క్రమంలో మదురైకు చెందిన యూనో ఆక్వా కేర్ అనే కంపెనీ మరో అడుగు ముందుకు వేసింది. తన సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఉచితంగా సినిమా టికెట్లు ఇవ్వటంతో పాటు సెలవును కూడా మంజూరు చేసింది. ఈ విషయం తెలిసిన వారంతా ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ సంస్థకు మదురైతో పాటు చెన్నై.. బెంగళూరు.. తిరుచ్చి.. తిరునెల్వేలి.. చెంగల్పట్టు.. మూట్టుత్తావణి.. అరప్పాళెయం తదితర ప్రాంతాల్లో బ్రాంచ్ లు ఉన్నాయి. రజనీ తాజా మూవీ విడుదల వేళ.. తమ శాఖల్లో పని చేసే ఉద్యోగులు అందరికి ఉచితంగా కూలీ మూవీ టికెట్లతో పాటు.. సెలవును ప్రకటించటం హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడితో ఆగలేదు. మూవీ విడుదల వేళ.. ఆశ్రమాల్లో ఆహార పంపిణీతో పాటు.. విరాళాలు అందించటం.. ప్రజలకు మిఠాయిలు పంచాలని కూడా డిసైడ్ చేసింది. యూనో ఆక్వా కేర్ సంస్థ పుణ్యమా అని పలువురు ఉద్యోగులు తమ కంపెనీలకు ఈ సంస్థకు సంబంధించి సర్క్యులర్ కాపీని అటాచ్ చేస్తూ.. సెలవును కోరుతున్నట్లుగా తెలుస్తోంది. గురువారం విడుదల కానున్న ఈ మూవీ మీద అంచనాలు భారీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రీరిలీజ్ వేళ సినిమాకు జరిగిన బిజినెస్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

## నాగార్జున ఇవ్వబోతున్న

# పెద్ద సర్ప్రైజ్



రేపు విడుదల కాబోతున్న కూలీలో అందరూ రజనీకాంత్ మీద ఎక్కువ దృష్టి పెడుతున్నారు కానీ అసలైన బిగ్ సర్ప్రైజ్ నాగార్జున కాబోతున్నారనేది యూనిట్ నుంచి వస్తున్న విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా నాగే కాదు ఏ స్టార్ హీరో కనిపించనంత వయొలెంట్ షేడ్ లో కింగ్ షాక్ ఇస్తారని అంటున్నారు. నా పిల్లలు, మనవళ్లు మనవరాళ్లకు ఈ పాత్ర చూపించనని ముంబై ప్రెస్ మీట్ లో నాగార్జున చెప్పడం బట్టి చూస్తే ఇది అంచనా వేసినదాని కన్నా చాలా ఇంటెన్స్ గా ఉండబోతున్న క్లారిటీ వచ్చేసింది. అయితే ఎంత డోస్ లో ఉంటుందనేది అందరిలో రేగుతున్న సస్పెన్స్ లాంటి ప్రశ్న. చెన్నై వర్గాల ప్రకారం నాగార్జున క్యారెక్టర్ ఏదో రెగ్యులర్ విలన్ తరహాలో ఉండదు. బాలీవుడ్ సైతం జడుసుకునే రేంజ్ లో దర్శకుడు లోకేష్ కనగరాజ్ దీన్ని స్పెషల్ గా డిజైన్ చేశాడట. ఒకరకంగా చెప్పాలంటే చాలా భాగం రజనీకాంత్ ని సైతం డామినేట్ చేసే స్థాయిలో సైమన్ పాత్ర స్టయిల్, స్వాగ్ ఉంటాయని వినికిడి. తన ఫ్యాన్స్ నిరాశపడకుండా ఉండేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటానని లోకేష్ నుంచి హామీ వచ్చాకే నాగ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. అందుకే ఏడెనిమిది నెరేషన్లు అవసరమయ్యాట. ఇది కనక క్లిక్ అయితే నాగార్జునకి ఇదే తరహా నెగటివ్ ఆఫర్ల వర్షం వెల్లువెత్తడం ఖాయం. అయితే అభిమానుల కోణంలో చూసుకుంటే నా సామిరంగా తర్వాత నాగ్ కు ఎక్కువ గ్యాప్ వచ్చేసింది. కుబేర ఏదో అద్భుతం చేస్తుందనుకుంటే దాని వల్ల ధనుష్, శేఖర్ కమ్ముల ఎక్కువ లాభపడ్డారు కానీ చనిపోయే పాత్రలో నాగార్జునకి ఒరిగింది పెద్దగా ఏం లేదనే కామెంట్స్ ని కొట్టిపారేయలేం. ఆ అసంతృప్తిని కూలి తగ్గించాలి. బిగ్ బాస్ తొమ్మిదో సీజన్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో తన విలన్ ప్రయాణం స్పెషల్ గా ఉండాలని నాగార్జున కోరుకుంటున్నారు. హీరోగా బోర్ కొట్టేసిందని చెబుతున్న కింగ్ మరి విలన్ గా ఎలాంటి సత్తా చాటుతారో చూడాలి. ఇంకొన్ని గంటల వ్యవధిలో విషయమేంటో తేలిపోతుంది.

# వేతనాల పెంపుకు ఒకే కానీ..



30 శాతం వేతనాలు పెంచాలని సినీ కార్మికుల ఫెడరేషన్ చేస్తున్న సమ్మె రోజుకో మలుపు తిరుగుతోంది. నేడు తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ప్రముఖ నిర్మాత దిల్ రాజుతో కార్మికుల ఫెడరేషన్, సినీ నిర్మాతలు చర్చలు జరిపారు. చర్చల అనంతరం దిల్ రాజు మాట్లాడుతూ.. ఫెడరేషన్, నిర్మాతల మధ్య జరిగిన చర్చలు ఇంకా కొలిక్కి రాలేదని పేర్కొన్నారు. కార్మికులకు వేతనాలు పెంచడానికి నిర్మాతలు సిద్ధంగానే ఉన్నారని, అయితే కొన్ని షరతులు విధిస్తున్నారని తెలిపారు. 2018, 2022 జరిగిన అగ్రిమెంట్స్ లోని కొన్ని నిబంధనలు కార్మికులు పాటించడం లేదని ముందుగా వాటిని ఒప్పుకోవాలని చెప్పినట్టు వెల్లడించారు. అలాగే ఒకరోజుకు రూ.2 వేల కంటే తక్కువ వేతనాలు పొందుతున్న వారికి ఒక రకమైన పర్సంటేజ్, అంతకు మించి వేతనాలు ఉన్నవారికి మరొక రకమైన పర్సంటేజ్ ఇచ్చేందుకు మాత్రమే నిర్మాతలు ముందుకు వస్తున్నారని అన్నారు. ఫెడరేషన్ లోని అన్ని యూనియన్లు ఈ విషయాలపై ఒకతాటికి వచ్చి మరోసారి చర్చలకు రావాలని సూచించినట్టు దిల్ రాజు తెలిపారు.

# ప్లీజ్ నాకు కాల్ చేయండి

నటి హీనా ఖాన్‌కు రీసెంట్‌గా క్యాన్సర్ నిర్ధారణ అయినట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె ఎమోషనల్ కామెంట్స్ చేసింది. 'నేను పని చెయ్యాలి అనుకుంటున్నాను. నాకు క్యాన్సర్ నిర్ధారణ తర్వాత.. ఇది నా మొదటి ప్రాజెక్ట్. నాకు పని చెయ్యాలని ఉంది. కానీ కొంతమంది పీపుల్స్ నన్ను వెనక్కి లాగే ప్రయత్నం చేస్తున్నారు. నాతో నేరుగా చెప్పనప్పటికీ.. ఇంకా తను పూర్తిగా కోలుకోలేదు ఇప్పుడు నటించడం అవసరమా అంటూ ప్రజలు సంకోచిస్తున్నారని నేను గ్రహించగలను. అది పర్వాలేదు. అయితే.. నేను వారి ఉద్దేశాలను ఉల్లంఘించాల్సి ఉంటుంది. బహూశా నేను వారి స్థానంలో ఉంటే.. నేను కూడా అలాగే ఆలోచించేదాన్ని కావచ్చు. కానీ నేను వర్క్ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను. గతేడాది నుంచి నాకు ఎలాంటి కాల్స్ రాలేదు.. కానీ ఇప్పుడు చెప్తున్న నేను ఆడిషన్లకు సిద్ధంగా ఉన్నాను.. నేను ఎక్కడ ఆపానో అక్కడ నుంచి స్టార్ట్ చేద్దాం అనుకుంటున్నా.. దయచేసి నాకు కాల్ చేయండి' అంటూ ఏమోషనల్ అయింది. లింక్



## ప్రేమ ప్రయాణాన్ని అందంగా తెలిపే 'హే పసి మనసే'



దుల్కర్ సల్మాన్ నటిస్తున్న పీరియాడికల్ మూవీ 'కాంత'. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ తమిళ–తెలుగు ద్విభాషా చిత్రంలో దుల్కర్ సరసన భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించింది. సముద్రఖని కీలక పాత్ర పోషిస్తున్నారు.స్పిరిట్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, వేఫేరర్ ఫిల్మ్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'కాంత' ఫస్ట్ సింగిల్ 'హే పసి మనసే'ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్‌ని వింటేజ్ వరల్డ్ రోమాన్స్‌ని ప్రజెంట్ చేసేలా కంపోజ్ చేశారు మ్యూజిక్ డైరెక్టర్ ఝాను చంతర్. మెలోడీతో నిండిన ఆ కాలపు మ్యూజిక్ ఫీలింగ్‌ని మళ్లీ గుర్తు చేశారు. కృష్ణ కాంత్ రాసిన లిరిక్స్ ప్రేమలోని ప్రయాణాన్ని అందంగా ప్రజెంట్ చేస్తే, ప్రదీప్ కుమార్, ప్రియాంకా ఎన్‌కే వోకల్స్ మనసుని హత్తుకున్నాయి. విజువల్స్ రెట్రో మ్యూజిక్ థీమ్‌కే తగ్గట్టు, అద్భుతమైన సెట్స్, కాస్ట్యూమ్స్‌తో వింటేజ్ సినిమా వాతావరణాన్ని తెరమీదకు తెచ్చాయి. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్స్ కెమిస్ట్రీ వింటేజ్ ప్రేమకథకి రియల్ ఫీల్‌ని తీసుకొచ్చింది. ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజ్ కానుంది అని మేకర్స్ పేర్కొన్నారు. 'దుల్కర్ సల్మాన్ ఎంచుకునే కథలు చాలా ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటిదే ఈ కథ కూడా. ఇందులో ఆయన పాత్ర మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేస్తుంది. అహంభావం వల్ల గురుశిష్యుల మధ్య జరిగే ఆసక్తికర సన్నివేశాలు విశేషంగా అలరిస్తాయి' అని దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ చెప్పారు.

## 'అవ్వ కావాలా.. బువ్వ కావాలా'

# అంటే ఏం చెప్తాం

రజనీకాంత్ - నాగార్జున కూలీ, హృతిక్ రోషన్ - ఎన్టీఆర్ వార్-2 చిత్రాలు రేపు విడుదల కాబోతున్న వేళ టాలీవుడ్ యంగ్ హీరో మంచు మనోజ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పెట్టారు. ఏ సినిమాకు వెళ్లాలో అంతా కన్‌ఫ్యూజన్‌గా ఉందనే కోణంలో పోస్టు పెట్టారు. 'అవ్వ కావాలా.. బువ్వ కావాలా' అని అడగడం లాంటి పరిస్థితిలో ఉన్నానని పేర్కొన్నారు.ఈ రెండు సినిమాలు పెద్ద బ్లాక్ బస్టర్ కొట్టాలని ఈ సందర్భంగా ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఇదిలా ఉంటే.. కూలీ, వార్ -2 సినిమాల విడుదల వేళ రజనీకాంత్‌తో తనకున్న అనుబంధాన్ని సోషల్ మీడియాలో హృతిక్ రోషన్ పంచుకున్నారు. 'మీ పక్కన నటుడిగా నా తొలి అడుగులు వేశాను. మీరు నా గురువులలో ఒకరు. మీరు నాకు ఎప్పుడూ ఆదర్శం. నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు' అని హృతిక్ పేర్కొన్నారు. కాగా, ఈ రెండు సినిమాలు ఆగష్టు 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో విడుదల కాబోతున్నాయి.



# అడల్ట్ మూవీలో స్టార్ హీరోయిన్..



బాలీవుడ్ బ్యూటీ అలియా భట్.. త్వరలో మరోసారి ఓటీటీ మూవీతో సందడి చేసేందుకు సిద్ధం అవుతోంది. అమెజాన్ ప్రైమ్ వీడియోస్ నిర్మించబోతున్న ఈ ఓటీటీ సినిమా 18ఏళ్ల పైబడిన వాళ్లు మాత్రమే చూసే కంటెంట్‌తో రాబోతున్నట్లు తెలుస్తుంది. ఈ అడల్ట్ మూవీతో 'యే జవానీ హై దీవానీ', 'బ్రహ్మాస్త్ర' వంటి చిత్రాలకు సహాయకురాలిగా వర్క్ చేసిన అయాన్ ముఖర్జీ బంధువు శ్రీతి ముఖర్జీ దర్శకురాలిగా పరిశ్రమకు పరిచయం కాబోతుంది. ఈ మూవీ స్టోరీ విషయానికి వస్తే.. రణబీర్ కపూర్ నటించిన క్లాసిక్ హిట్ అందుకున్న చిత్రాల్లో 'వేక్ అప్ సిద్' ఒకటి. ఈ సినిమాను అమ్మాయిల కోణంలో కొంచెం బోల్డ్‌గా చేస్తే ఉంటుందనే ఆలోచన అలియాకు రాగా.. బ్రహ్మాస్త్ర షూటింగ్ టైమ్‌లో శ్రీతి ముఖర్జీతో పంచుకుందట. దీంతో ఎగ్జైట్ అయిన శ్రీతి ఆ స్టోరీని డవలప్ చెయ్యగా.. ఇప్పుడు అది సినిమాను సిద్ధం అయ్యారట. ఈ ఓటీటీ మూవీ కాలేజీ వాతావరణంలో.. కొత్త నటీనటులతో చాలా ఫ్రెష్‌గా తీయబోతున్నారట. అంతే కాకుండా అక్టోబర్ నుంచి షూటింగ్ స్టార్ట్ చెయ్యనున్నట్లు తెలుస్తుండగా.. దీనిపై త్వరలో అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చే అవకాశం ఉన్నట్లు బాలీవుడ్ వర్గాల నుంచి సమాచారం.

## ప్రతీ ఇంటిపై తిరంగాతో దేశభక్తి

# భావం పెంపొందించాలి

**- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు : ఉదారి నరసింహా చారి**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** బీజేపీ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహా చారి తన నివాసంపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జాతీయ పతాకం మన గౌరవం,ఐక్యతకు ప్రతీక. ప్రతి ఇంటిపై తిరంగాను ఎగురవేయడం ద్వారా దేశభక్తి భావాన్ని ప్రతి హృదయంలో నింపుదాం" అని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహానీయులను స్మరించుకుంటూ,జాతీయ పతాకాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి కర్తవ్యమని నరసింహా చారి పిలుపునిచ్చారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అరెస్టు ప్రజాస్వామ్య హక్కులపై దాడి

**- బీఆర్ఎస్ జిల్లా నేత : అనుముల భాస్కర్**




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** మాజీ ఐపీఎస్ అధికారి,బీసీ సాక్షరతా ఉద్యమ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేసినట్లే అని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకులు అనుముల భాస్కర్ గురువారం ఆరోపించారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విపక్ష స్వరాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతోందని విమర్శించారు. "ప్రజల సమస్యలపై గళమెత్తిన వారిని కేసులు పెట్టి జైలుకు పంపడం, పాలనలో బలహీనతను, ప్రజాస్వామ్య విలువల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తుంది" అని అన్నారు.ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజమని, వాటిని ఎదుర్కొనే ధైర్యం ప్రభుత్వానికి ఉండాలన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ,కాంగ్రెస్ పార్టీ సర్కార్ నిరంకుశ చర్యలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని భాస్కర్ హెచ్చరించారు.

## రైతుల పక్షంగా నిలిచినందుకే ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అరెస్ట్ - బీఆర్ఎస్ ఆగ్రహం

- ఆర్టికల్ 19 ను అణచివేస్తున్న కాంగ్రెస్ సర్కార్
- బీఆర్ఎస్ పార్టీ చొప్పదండి నియోజకవర్గం నాయకులు : కొంకటి హరీష్



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, చొప్పదండి నియోజకవర్గం, బోయినిపల్లి మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడంపై అంబేద్కర్ విగ్రహం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు కొంకటి శేఖర్ మాట్లాడుతూ – "రైతుల సంక్షేమం కోసం పోరాడితే అరెస్టు చేసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యం" అని విమర్శించారు.దిందా గ్రామం నుండి 400 కిలోమీటర్ల పాదయాత్ర చేస్తూ శామీర్ పేట్ చేరుకున్న రైతులను పోలీసులు అడ్డుకొని తిరిగి పంపారని, వారికి మద్దతుగా ప్రవీణ్ కుమార్ ధర్నా చేయగా అరెస్టు చేశారని తెలిపారు. పోడు భూములను తిరిగి ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను రద్దు చేయొద్దని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పి, అదే బీసీల భూములు లాక్కోవడం అన్యాయం అని కొంకటి శేఖర్ విమర్శించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం నిరసన హక్కు ఉన్నా, రేవంత్ రెడ్డి సర్కార్ అణచివేస్తోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్,సీనియర్ నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ముద్దం రవి, బోయిని రాజు, కన్నం సాగర్,శేఖర్,లక్ష్మా రెడ్డి,కన్నం అనిల్,దుర్గయ్య,దాసరి సుధాకర్,కట్కూరి అంజనేయులు,సాయి తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే

# ప్రమాదాల నివారణ

**- గంగాధర సబ్ ఇన్స్పెక్టర్ : వంశీకృష్ణ**

**- రోడ్డు భద్రతపై గోడప్రతులు ఆవిష్కరణ**




**గంగాధర (ప్రశ్న న్యూస్)** గంగాధర గ్రామ మాజీ ఉపసర్పంచ్ గాలిపెల్లి నాగలక్ష్మి%-%శ్రీనివాస్ సౌజన్యంతో రూపొందించిన "రోడ్డు భద్రత – ప్రమాదాల నివారణ" గోడప్రతులను గంగాధర ఎస్సై వంశీకృష్ణ గురువారం పోలీస్ స్టేషన్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి, ప్రమాదాలు తగ్గించడానికి,రోడ్డు భద్రతానియమాల అవగాహనకు ఈ గోడప్రతులు ఉపయోగపడతాయని,అవగాహనతోనే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.పోస్టర్లను అందించిన గాలిపెల్లి నాగలక్ష్మి-శ్రీనివాస్ దంపతులను అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్, మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్,కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్,ఉపాధ్యక్షులు వొడ్నాల రాజు,మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్,అర్ష రాజు,పెరుక మహేష్,సుంకర అనిల్, గుండా అఖిల్,పెరుక భాస్కర్, శ్రీనివాస్,దొడ్ల ఎల్లారెడ్డి, ప్రకాష్,వివేక్,జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకం జాతీయ ఐక్యతకు ప్రతీక

- భాజపా గంగాధర మండలాధ్యక్షులు : పంజాల ప్రశాంత్ గౌడ్
- ఆపరేషన్ సింధూర్ స్ఫూర్తితో త్రివర్ణ పతాక యాత్ర
- జాతీయ ఐక్యత నినాదాలతో మారుమ్రోగిన మధురానగర్



**గంగాధర (ప్రశ్న న్యూస్)** గంగాధర మండలం, మధురానగర్ గ్రామంలో త్రివర్ణ పతాక వైభవాన్ని చాటుతూ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ,గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ, "త్రివర్ణ పతాకం మన గర్వకారణం, జాతీయ ఐక్యతకు ప్రతీక. ప్రతి పౌరుడు దేశభక్తి భావనను మనసులో నాటుకుని, జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాలి. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సింధూర్'లో మన సైన్యం సాధించిన ఘన విజయం దేశ ప్రతిష్టను మరింత ఎత్తుకు తీసుకెళ్లింది. ఆ ధైర్య స్ఫూర్తిని ప్రతి యువకుడు ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు.జాతి సమైక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ యాత్రలో స్థానిక ఎస్సై వంశీకృష్ణ, వైద రామానుజన్ (జిల్లా కోశాధికారి), పెరుక శ్రావణ్ కుమార్ (అసెంబ్లీ కన్వీనర్), దూలం కళ్యాణ్ (ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు), తుమ్ నారాయణ (జిల్లా ఉపాధ్యక్షుడు), సదాల భాస్కర్ (జిల్లా కౌన్సిల్ మెంబర్), మల్యాల వినయ్ సాగర్ (జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి), శ్రీపతి రాజేంద్రప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్, గాలిపెల్లి శ్రీనివాస్, మోతే నరసింహారెడ్డి, వోడ్నాల రాజు, గంగాధర రవి, హర్ష రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు తాళ్ల రాజశేఖర్, సుంకరి అనిల్, తుమ్ కరుణాకర్, పెరుక మహేష్, బూత్ అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.వివేకానంద హై స్కూల్, సురభి హై స్కూల్, విన్నర్స్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండా పతాకంతో ర్యాలీలో నినాదాలు చేస్తూ ఉత్సాహాన్ని నింపారు.

## 'ఆపరేషన్ సింధూర్' విజయం

# మన సైనికుల వీరత్వానికి ప్రతీక

- భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం
- బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక ర్యాలీ



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా,బోయినిపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీ నుండి శ్రీరామాలయం మీదుగా బస్టాండ్ చౌరస్తా వరకు బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పరశురామ్ మాట్లాడుతూ "79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, మన త్రివర్ణ పతాక వైభవాన్ని ప్రతీ ఇంటి మీద ఎగురవేసి దేశభక్తిని చాటుకుందాం. ఆపరేషన్ సింధూర్ విజయం మన సైనికుల వీరత్వానికి ప్రతీక" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బొంగోని అశోక్ గౌడ్, కందారపు వెంకటేష్, రాజూరి కిరణ్, తిప్పారవేని శ్రీనివాస్,బూత్ అధ్యక్షులు ఇల్లందుల పరశురాములు, చంద్రయ్య, కళ్యాణం అనిల్, మెరుపుల గంగాధర్ గౌడ్, సింగరి వెంకటేష్, నాయిని నాగరాజు, పబ్బాల వినోద్, అజయ్,కార్తీక్, శ్రీనివాస్ చారి, సావనపల్లి అనిల్, రాజు, భాస్కర్ రెడ్డి,తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి అబినందనీయం

- సహకార సంఘాల పదవీకాలం పొడిగింపుపై హర్షం..! ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు..!!
- వేములవాడ ప్యాక్స్ డైరెక్టర్ : తోట రాజు



**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సహకార సంఘాల అధ్యక్షులు, పాలకవర్గం పదవీకాలాన్ని మరో ఆరు నెలలు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వేములవాడ ప్యాక్స్ డైరెక్టర్ తోట రాజు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, సహకార రంగాన్ని బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తోంది. పదవీకాలాన్ని పొడిగించడం ద్వారా మేము ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా పూర్తి చేసుకునే అవకాశం లభించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రివర్గ సభ్యులు, రాష్ట్ర విప్ ఇచ్చిన ప్రోత్సాహం మా వంటి సహకార సంస్థల ప్రతినిధులకు విశ్వాసాన్ని కలిగిస్తోంది" అని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటుగా , రాష్ట్ర వ్యవసాయ,సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్,రాష్ట్ర విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు తోట రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కార్పొరేట్ విద్యా సంస్థలకు

# తొత్తులుగా పాలకులు

- విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జీవో ప్రతుల దహనం, టవర్ క్లాక్ వద్ద ధర్నా
- చీకటి జీవో రద్దు చేసేంత వరకు పోరాటం
- ప్రభుత్వానికి ఏఐఎస్ఎఫ్, పీడీఎస్ యూ నాయకుల హెచ్చరిక




**గూడూరు ( ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వ పాలకులు కార్పొరేట్ విద్యా సంస్థలకు తొత్తులుగా మారి వారికి అనుకూలంగా రూపొందించిన చీకటి జీఓను వెంటనే రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో ధర్నా, జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ. శశి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పొరేట్ విద్యా సంస్థలకు అనుకూలంగా వ్యవహరించడం దారుణమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యార్థి సంఘాలలో పనిచేసి నేడు సీఎం స్థాయిలో ఉన్నారన్నారు. నారాయణ, శ్రీ చైతన్య వంటి కార్పొరేట్ విద్యా సంస్థలకే ఊడిగం చేయాలనే ఉద్దేశ్యంతోనే చీకటి జీవో తెచ్చారని విమర్శించారు. విద్యార్థి సంఘాలు, ప్రజా ప్రతినిధులకి విద్యా సంస్థలలో ప్రవేశం లేకుండా జీవో చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సునీల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కొత్తగా పరిపాలించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా సంస్థల్లో రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులకు ప్రశవేశాన్ని నిషేదిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం దారుణమన్నారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైతే గేట్లు పగులగొట్టి విద్యా సంస్థలలోకి దూసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి చీకటి జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పీడీఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. సునీల్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించకుండా చీకటి జీవో తీసుకురావడం సరి కాదన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులకు ప్రవేశం లేకుండా జీవో తీసుకురావడం దారుణమన్నారు. వెంటనే ఈ జీవోను రద్దు చేయని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు చీకటి జీవో ప్రతులను దహనం చేశారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ గర్ తిరంగా.. ఘర్ ఘర్ తిరంగా జెండా




**ధర్పల్లి (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో జై జవాన్ అనే నినాదంతో ర్యాలీ ముందుకు సాగుతూ గాంధీ చౌకు నుంచి నేహ్రూ స్టాచు మీదిగా అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు ప్రజలు మూడు రంగుల జెండాను చేత పట్టుకొని వెళ్లారు. భారత ప్రభుత్వంకు మద్దతుగా ఒకరోజు ముందుగానే మూడు రంగుల జండాలను చేత పట్టుకొని గ్రామ వీధుల గుండా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జీర్ణ మహిపాల్ యాదవ్, కరక గంగారెడ్డి, కోమటి దాసు లు మాట్లాడుతూ మన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాధించిన విజయాలు ఎన్నో అందులో కాశ్మీర్లో హిందువుల అని అడిగిచంపడం అది మంచి పద్ధతి కాదని ఆపరేషన్ సింధుర్ అని ఒక కార్యక్రమం ప్రారంభించి అతి తక్కువ కాలంలో ముగ్గురు తీవ్ర వాదులను నామరూపల్లేకుండా చేసిన భారత సైన్యంలోని ముగ్గురు మహిళలు వారికి ధన్యవాదాలు తెలుపుతూ నరేంద్ర మోడీ ఆశయాలు మన భారతదేశానికి ఎంతో అవసరం ఉన్నాయని వాటిని నిలుపుకోవాలని ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల పెంటయ్య, మెతరి నారాయణ, అమృ నాయక్, సేవలానాయక్,మల్లయ్య,జ్ఞానేశ్వర్,డిగ్రీకాలేజ్‌విద్యార్థులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయ కక్షలకు చెక్

**- రంగు వెంకటేష్ గౌడ్ కు కోర్టు క్లీన్ చిట్**

- ఎనిమిదేళ్ల పోరాటానికి తుది తీర్పు - మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్ గౌడ్ నిర్దోషి
- ఆలస్యం అయినా చివరికి ధర్మమే గెలుస్తుంది
- వేములవాడ మాజీ ఎంపీపీ : రంగు వెంకటేష్ గౌడ్





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** వేములవాడ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు రంగు వెంకటేశ్ గౌడ్‌పై 2017లో నమోదైన శ్రీపాద ఎల్లంపల్లి ఫేస్-2 బ్లాస్టింగ్ కేసుకు ఎనిమిదేళ్ల తరువాత ముగింపు పలికింది. వేములవాడ సివిల్ కోర్టు గురువారం తీర్పు వెలువరిస్తూ ం సరైన ఆధారాలు లేని కారణంగా న్యాయస్థానం కేసును కొట్టి వేసింది."ప్రజల కోసం పనిచేస్తే రాజకీయ కక్షలు ఇలా తప్పుడు కేసుల్లో ఇరికిస్తాయి" అని తీర్పు అనంతరం వెంకటేశ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో వరదనీటిని విడుదల చేయడమే తన 'నేరం'గా మారిందని, అప్పటి ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అధికారాన్ని దుర్వినియోగం చేసి, నీటిపారుదల శాఖతో కలిసి మావోయిస్టులపై పెట్టే కేసుల తరహాలో తనపై కేసు పెట్టించారని ఆయన ఆరోపించారు.ఈ కేసు కారణంగా 45 రోజులు జైలులో గడిపిన అనుభవాన్ని గుర్తుచేసుకుంటూ ం "న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచితేనే ఈ రోజు నేను నిర్దోషినయ్యాను" అన్నారు. తప్పుడు ఆరోపణల వల్ల కుటుంబానికి, ఆర్థిక పరిస్థితికి జరిగిన నష్టం ఎన్నటికీ మరచిపోలేనిదని ఆవేదన వ్యక్తంచేశారు.న్యాయం గెలిచిందని చెప్పిన ఆయన, రమేష్ బాబు పౌరసత్వ వివాదంలో దేశ చట్టాలను మోసగించినందుకు తగిన శిక్ష అనుభవించే రోజులు రావాలని వ్యాఖ్యానించారు. ఎనిమిదేళ్ల పోరాటంలో తోడ్పడిన అనుచరులు, కుటుంబసభ్యులు, పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశ్నించే శక్తిగానే ప్రో. కోదండరాం ఉండాలని రిక్వెస్ట్

## కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి తప్పు చేశారా.?

- ఉద్యమాల్లో హీరో.. రాజకీయాల్లో జీరో
- కాంగ్రెస్ కి అండగా నిలవడంపై విమర్శలు
- డర్టీ పాలిటిక్స్ వద్దంటున్న అభిమానులు
- సరైన నిర్ణయాలు తీసుకోవడంలో టీజేఎస్ నేతలు విఫలం
- మంత్రి పదవి అన్నారు, ఎమ్మెల్సీ ఇచ్చారు అది మూడునాళ్ళ ముచ్చటగానే



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు మానవ హక్కుల నేతగా, తరువాత రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కన్వీనర్‌గా తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు నడిపించారు ప్రొఫెసర్ కోదండరాం. ఇప్పుడు సుప్రీం కోర్టు తాజా తీర్పుతో ఎమ్మెల్సీ పదవిని కోల్పోయారు. రాష్ట్ర ఉద్యమంలో అన్ని పార్టీలను, వర్గాలను ఒకే వేదికపైకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ పాలనలోని ఒంటెత్తు రాజకీయాలను, ఇతర పార్టీల ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడాన్ని బహిరంగంగా తప్పుపట్టారు. కేసీఆర్ పాలనపై విమర్శల కారణంగా కోదండరామ్ పై కక్ష పెంచుకొని, అర్ధరాత్రి ఇంటి తలుపులు బద్దలు కొట్టి మరీ అరెస్టులు కూడా జరిపించారు. అప్పట్లో ప్రతి ఉద్యమకారుడు కూడా బాధపడ్డారు. రాజకీయాల్లోకి అడుగుపెట్టి తెలంగాణ జన సమితి (టీజేఎస్) పార్టీని స్థాపించినా, 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ ఓట్ల చీలికను నివారించేందుకు పోటీకి దిగలేదు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ప్రభుత్వం గౌరవ సూచకంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఆయన పేరును సిఫార్సు చేసింది. అయితే గతంలోనే నామినేట్ అయిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ ఈ నియామకంపై హైకోర్టులో సవాల్ చేశారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు తాత్కాలికంగా స్టే ఇచ్చినా, తుది విచారణలో టెక్నికాలిటీస్ ఆధారంగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీ పదవులను రద్దు చేసింది. తుది తీర్పు సెప్టెంబర్ 17న వెలువడనుంది. దానితో పదవి కోల్పోయే పరిస్థితి నెలకొన్నది.

### కోదండరామ్ తప్పు చేశారా.?

ఈ పరిణామంపై విమర్శలు, సమర్థనలు రెండూ వ్యక్తమవుతున్నాయి. విమర్శకులు కోదండరాం అధికార వ్యామోహంతో రేవంత్ పక్కన చేరారని ఆరోపిస్తుంటే, మద్దతుదారులు మాత్రం ఉద్యమ సంధానకర్తగా ఆయనకు రేవంత్ ఇచ్చిన గౌరవాన్ని గుర్తుచేస్తున్నారు. రాజకీయంగా అడుగులు తప్పు కావచ్చు, కానీ వ్యక్తిగతంగా కోదండరాం అవినీతిపరుడు కాదని, కుసంస్కారి కాదని అంటున్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా, జేఏసీ కన్వీనర్‌గా కోదండరాం స్థానం తెలంగాణ సమాజంలో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. వర్తమాన రాజకీయాలకు ఆయన పనికిరాకపోయినా 'ప్రశ్నించే శక్తి'గా కోదండరామ్ మళ్ళీ తన పంథాను కొనసాగించాలని మద్దతుదారులు కోరుతున్నారు. ఎమ్మెల్సీ పదవి ఉండటం లేదా కోల్పోవడం ఆయన వ్యక్తిత్వానికి పెద్ద విషయం కాదని, తెలంగాణ సమాజం మాత్రం ఆయన తనలాగే ఉండాలని కోరుకుంటోంది. రేవంత్ పక్షాన చేరడం వల్లే కోదండరామ్, నిరుద్యోగుల సమస్యలు లేవనెత్తడం లేదని అంటున్నారు. ఈ విమర్శల నుంచి బయటపడాలంటే మళ్ళీ ప్రశ్నించే గొంతుకగా ఉండాలని తెలంగాణ ఉద్యమకారులు కోరుకుంటున్నారు. అయితే కొంతమంది రేవంత్ రెడ్డికి కోదండరాం కు మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దానికి తోడు ఎమ్మెల్సీ పదవి పోవడంతో మరింత గ్యాప్ పెరిగే అవకాశం లేకపోలేదు. అలాగే కాంగ్రెస్ పార్టీ సైతం కోదండరాం సేవలు మరిచిపోయింది కాంగ్రెస్ పార్టీకి ప్రత్యక్షంగా పరోక్షంగా ఆయన మద్దతు ఇచ్చి గెలుపుకు కీలకంగా మారారు దానికోసం మంత్రి పదవి ఇస్తారని మొదట జోరుగా ప్రచారం చేసిన తర్వాత కాలక్షేపం చేస్తూ కోదండరాం కు మంత్రి పదవి దూరం చేశారు కేవలం ఎమ్మెల్సీ పదవితో సర్దేశారు. ఇప్పుడు అది కూడా పోవడంతో కాంగ్రెస్ పార్టీపై టీజేఎస్ నేతలు, కోదండరాం అభిమానులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతిచ్చిన వాళ్లను ఇలా అనగదొక్కడం భవిష్యత్తులో మరింత నష్టాన్ని చేకూరుస్తుందని బహిరంగంగా విమర్శిస్తున్నారు.

# జహీరాబాద్‌లో 'స్మార్ట్ సిటీ'

## త్వరలోనే పనులు ప్రారంభం



**హైదరాబాద్** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రూపురేఖలు త్వరలో పూర్తిగా మారిపోనున్నాయి. అక్కడ నిర్మించ తలపెట్టిన 'జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ' (జడ్ఐఎస్సీ) పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అవసరమైన అన్ని అనుమతులు లభించడంతో మరికొన్ని నెలల్లో మౌలిక సదుపాయాల పనులు మొదలయ్యే అవకాశం ఉంది. ఈ స్మార్ట్ సిటీ ద్వారా రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, దాదాపు 2 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అంచనా. హైదరాబాద్–నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని 17 గ్రామాల్లోని సుమారు 12,300 ఎకరాల్లో నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ గా ప్రారంభించారు. మొదటి దశలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ ప్రాంతంలో 3,245 ఎకరాల్లో ఈ స్మార్ట్ సిటీని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఇప్పటికే టెండర్లను ఆహ్వానించింది. మొత్తం 3,200 ఎకరాల్లో, 1,900 ఎకరాలను పారిశ్రామిక అవసరాలకు, 650 ఎకరాలను గ్రీన్ ఏరియాస్ కోసం, మిగిలిన భూమిని నివాస, వాణిజ్య, లాజిస్టిక్స్, ఇతర మౌలిక సదుపాయాల కోసం కేటాయించారు. ఈ స్మార్ట్ సిటీలో ఆహార శుద్ధి, ఆటోమోటివ్, లోహాలు, విద్యుత్ పరికరాలు, రైలు ఇంజిన్‌లు, విమానాలు, సైనిక పరికరాలు వంటి వివిధ తయారీ యూనిట్లను నెలకొల్పనున్నారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 2,369 కోట్లుగా అంచనా వేశారు. ఇందులో టీజీఐఐసీ వాటా రూ. 620.96 కోట్లు (51%), నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వాటా రూ. 596 కోట్లు (49%) ఉంటుంది. మిగిలిన నిధులను అప్పుల రూపంలో సమీకరించనున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు కోసం ఎన్ఐసీడీఐట్ జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ లిమిటెడ్ అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేశారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు మౌలిక సదుపాయాల పనుల టెండర్లు అక్టోబర్‌లో ఖరారు అవుతాయి. ఈ పనులను రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే 2,900 ఎకరాల భూమిని సేకరించారు. మిగిలిన భూ సేకరణ త్వరలో పూర్తవుతుందని అధికారులు తెలిపారు. గతంలో ఇక్కడ వేమ్ టెక్నాలజీస్ (511 ఎకరాలు), హ్యుందాయ్ (408 ఎకరాలు)కు భూమిని కేటాయించారు. తరువాత ప్రాజెక్ట్ విస్తీర్ణం 3,245 ఎకరాలకు పెరిగింది. ఈ ప్రాజెక్ట్ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం 2024లో కేంద్రానికి సమర్పించింది.

# తెలంగాణ జాగృతి అనుబంధ విభాగాలు, జిల్లా అధ్యక్షుల నియామకం

- పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు అధిక ప్రాధాన్యత
- నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించిన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జాగృతి సంస్థాగత నిర్వహణలో భాగంగా పలు అనుబంధ విభాగాలకు అధ్యక్షులతో పాటు 11 జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో తెలిపారు. నూతన నియామకాలు వెంటనే అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. నూతన బాధ్యులు సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. తెలంగాణ జాగృతి ఏర్పాటు నుంచి సంస్థాగత పదవుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నియామకాల్లోనూ ఆయా కులాలతో పాటు మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. 11 జిల్లాలకు అధ్యక్షులను నియమిస్తే వారిలో ఐదుగురు బీసీలు, ఇద్దరు ఎస్సీలు, ఒకరు ఎస్టీ ఉన్నారని తెలిపారు. అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఉపాధ్యక్షుల నియామకాల్లోనూ సామాజిక న్యాయం పాటించామని పేర్కొన్నారు.

### వివిధ విభాగాలకు నూతన భాద్యులు

ఆర్గనైజింగ్ సెక్రెటరీ : దూగుంట్ల నరేష్ ప్రజాపతి అధికార ప్రతినిధి: నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆదివాసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇత్తరి మారయ్య ,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంతోష్ ముదిరాజ్ తెలంగాణ జాగృతి ఎంబీసీ %డ% సంచార జాతుల విభాగం రాచమల్ల బాలక్రిష్ణ ,సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఎల్. వెంకటేష్,తెలంగాణ జాగృతి మహిళా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేక లలిత యాదవ్ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల శివారెడ్డి ,రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్వాల జితేందర్ ప్రజాపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలె నిషా లెనిన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్, తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు మునుకుంట్ల నవీన్ గౌడ్, హైదరాబాద్ జిల్లా విద్యార్థి అధ్యక్షులు గుమ్మడి క్రాంతి కుమార్, నిజాం కాలేజ్ అధ్యక్షులు వల్లకొండ అజయ్ రెడ్డి, సాహిత్య జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కాంచనపల్లి గోవర్దన్ రాజు రైతు జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మంథని నవీన్ రెడ్డి, తెలంగాణ జాగృతి ఐటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు శశిధర్ గుండెబోయిన,రాష్ట్ర ఉపాధ్యక్షులు హరికృష్ణ బ్రహ్మాండభేరి, తెలంగాణ జాగృతి మైనారిటీ ముస్లీం విభాగం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా,తెలంగాణ జాగృతి మైనారిటీ క్రిస్టియన్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు జి. డేవిడ్, ఆటో జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ సలీం,

### వివిధ జిల్లాల తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు:

కామారెడ్డి జిల్లా: ఎదురుగట్ల సంపత్ గౌడ్ యాదాద్రి భువనగిరి జిల్లా: చందుపట్ల సుజీత్ రావు జగిత్యాల జిల్లా : చెర్లపల్లి అమర్ దీప్ గౌడ్ నిర్మల్ జిల్లా: భూక్యా జానూ బాయి కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా : వినోద్ మేడ్చల్ మల్కాజ్ గిరి : రామిడి వెంకట్ రెడ్డి

నాగర్ కర్నూల్ జిల్లా : దారమోని గణేష్ నారాయణపేట జిల్లా : గవినోళ్ల శ్రీనివాస్ సూర్యపేట జిల్లా: ఎస్. క్రిష్ణవేణి హన్మకొండ జిల్లా : పర్లపల్లి శ్రీశైలం భూపాలపల్లి జిల్లా : మాడ హరీశ్ రెడ్డి ని నియమించారు.

## తెలంగాణకు ఐదు రోజుల పాటు

# భారీ వర్ష సూచన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నేడు జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో ఎల్లుండి ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో, ఆ తర్వాత రోజు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, జగిత్యాల, జనగాం, కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.ద

## రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి

# ఇది నిదర్శనం

- పోడు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సహా పలువురు ఇతర నేతలను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్న కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దిందా రైతులకు అండగా నిలిచినందుకు బీఆర్ఎస్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. రైతుల చేతికి సంకెళ్లు వేశారని, వారి కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేశారని ఇది రేవంత్ ప్రభుత్వ గూండాగిరికి నిదర్శనమని కేటీఆర్ విమర్శించారు. పోడు రైతులను వేధించడం మాని, వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న ప్రవీణ్ కుమార్, ఇతర బీఆర్ఎస్ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పతనం దగ్గర్లోనే ఉందని అన్నారు.

## రాహుల్ రాజీనామా చేస్తే

# బ్యాలెట్ ద్వారా ఎన్నికలు

- తెలంగాణ, కర్ణాటకలలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పని చేసినట్లని విమర్శ



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాయ్‌బరేలీ నుంచి రాహుల్ గాంధీ రాజీనామా చేయాలని, ఆయన రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. బ్యాలెట్ పేపర్ కాదని నాటి రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించిందని గుర్తు చేశారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్లు, బీహార్‌లో ఓడిపోతామని భావించి ఈవీఎంలు పనిచేయడం లేదని అంటారా? అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ రాయ్‌బరేలీలో గెలిచారని, అక్కడ రెండు లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయని అన్నారు. అక్కడ ఆయన దొంగ ఓట్లతో గెలిచారని, ఆయన ఎన్నికను రద్దు చేయాలని కోరనున్నామని తెలిపారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, ఉత్తర ప్రదేశ్‌లో అఖిలేశ్ యాదవ్ అర్ధాంగి డింపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై అనుమానాలు ఉన్నట్లు రఘునందన్ రావు పేర్కొన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదని మండిపడ్డారు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588